# న్యాయవాదుల విధుల బహిష్కరణ



**తిరువూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అనంతపురం జిల్లాకు చెందిన న్యాయవాది కే చంద్రశేఖర్‌రెడ్డిని పోలీసులు అన్యాయంగా దారుణంగా కొట్టడాన్ని ఖండిస్తూ సదరు పోలీసుల మీద కఠిన చర్యలు వెంటనే చట్ట ప్రకారం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మరియు వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతూ న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తిరువూరు న్యాయవాదుల సంఘము ప్రధాన కార్యదర్శి గోగిరెడ్డి కృష్ణారెడ్డి, సెక్రటరీ కనపర్తి రాంబాబు, సీనియర్ న్యాయవాదులు చింతల వెంకటరెడ్డి నాగ బండి రామకృష్ణ, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, అంకిరెడ్డి అంజన్ రెడ్డి, రాజవరపు శ్రీనివాసరావు, పల్లెపాటి శ్రీనివాసరావు, వాకధాని లక్ష్మీనారాయణ, కొత్తపల్లి ఆనంద స్వరూప్, మలవత్ రాము,షేక్ గౌసుద్దీన్, చిలకా హేమంత్, బంద్రపల్లి నవీన్, కారుమంచి సునీల్, భూక్యారామా రావు, పినపాటి నరసయ్య,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# అధికారులతో సమావేశం



**తిరువూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తిరువూరు మున్సిపల్ కార్యాలయం లో నేషనల్ హైవే అధారిటీ మున్సిపల్ శాఖ రెవెన్యూ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు నేషనల్ హైవేపై ఉన్న ఆక్రమణలు తొలగించాలని నేషనల్ హైవే అధారిటీ అధికారులకు సూచించారు ముఖ్యంగా ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయో వాటిని ఎలా అరికట్టాలో ఎస్సై శాతకర్ణిని అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా రామచంద్రాపురం నుండి తిరువూరు బైపాస్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకొని వ్యాపారం రోడ్లపైకి రావటంతో తరచూ వాహనదారులు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చునని ఎమ్మెల్యే అధికారులకు తెలియజేశారు సోమవారం నుండి పట్టణంలో ఉన్న 20 వార్డుల్లో ప్రభుత్వ స్థలలాక్రమించారో వాటిని గుర్తించి తక్షణమే అధికారుల వాటిని స్వాధీనపరచుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు ఈ సమావేశంలో ఆర్డీవో కుమార్ మున్సిపల్ కమిషనర్ కే మనోజ ఎమ్మార్వో పి ఓ మండల సర్వే ఆర్ ఐ పాల్గొన్నారు

# వన సాఫల్య పురస్కారం అవార్డు గ్రహీత కు ఘన సన్మానం




**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక నరసాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం బి డి శ్యామల జీవన సాఫల్య పురస్కారం అందుకోవటం జరిగింది. ఆ కార్యక్రమశీనకు అనుసంధానంగా గురుకుల పాఠశాల స్థలదాత ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు సారధ్యంలో తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు, విస్సన్నపేట ఎస్ఐ అర్జున రాజు చేతుల మీదగా పట్టు శాలవా సుగంధ పరిమళాలు వెదజల్లే పూలదండలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ధమాలపాటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి మద్రాస్ సర్టిఫికెట్లు సాధించిన వికాస్ టెక్నో విద్యార్థులు



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వికాస్ టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నిర్వహించిన కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి కంప్లేషన్ సర్టిఫికెట్లు వికాస్ డైరెక్టర్ నరెడ్ల వేమన కుమారి నర్సిరెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో మరింత క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. విద్యార్థులకు తమ ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో వికాస్ టెక్నో టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# నడుము బిగించిన పద్మశాలి మహిళా శక్తి



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో పద్మశాలి సామాజిక వర్గాలు ఆడపడుచులు 26వ తేదీన మంగళగిరి కేంద్రంగా జరిగే పద్మశాలి మహాసభకు తరలి వెళ్లేందుకు సంసిద్ధమవుతున్నారు. పద్మశాలి హక్కులు సాధించినందుకు నడుము కట్టారు.

# పునర్విభజన బిల్లుతో దక్షిణాదికి అన్యాయం

- ఈ బిల్లుకు మద్దతు పలికే ఎంపీలు ద్రోహులే
- సీఎంలు స్టాలిన్, రేవంత్, విజయన్' మాదిరిగా బాబు, పవన్, జగన్'లు వ్యతిరేకించాలి
- ఆంధ్ర మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని




**కాకినాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** నియోజకవర్గాల పునర్విభజనతో ఉత్తరాది బీజేపీ దక్షిణ భారతదేశంనకు తీవ్ర అన్యాయం చేస్తుందని పార్లమెంట్లో ప్రవేశ పెట్టే బిల్లును సీఎంలు స్టాలిన్, విజయన్, రేవంత్ రెడ్డిల మాదిరిగా వ్యతిరేకత తెలపాలని రాష్ట్ర సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రతిపక్ష నాయకుడు జగన్'లకు ఆంధ్ర మేధావుల ఫోరం, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ తెలియజేశారు. శుక్రవారం కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో శ్రీనివాస్ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పేరుతో దక్షిణాది ప్రాంతానికి ఉత్తరాది బీజేపీ అన్యాయం చేస్తుందని దీనిని దక్షిణాదిలో ఉన్న పాలకులంతా ఏకమై వ్యతిరేకించాలన్నారు. పార్లమెంట్లో గతంలో మన ఎంపీలపై దౌర్జన్యం చేశారని అదే గనుక ఈ బిల్లు ఆమోదం పొందితే తమ వారిపై ఉత్తరాది ఆదిపత్యం పెరిగి దౌర్జన్యం చేస్తారని చెప్పారు. ఈ తరహా బిల్లును 1975లో ఇందిరా గాంధీ, 2000 వాజపేయిలు దక్షిణాదికి అన్యాయం జరుగుతుందనే కారణంతో బిల్లును నిలిపి వేసిన సంగతులను చలసాని గుర్తు చేశారు. పార్లమెంటు సాక్షిగా రాష్ట్ర ప్రత్యేక హోదాకు సంబంధించిన హామీలను అమలు చేయని వాళ్ళు ఈ బిల్లు ఆమోదం పొందితే ఉత్తరాది దక్షిణాదిపై దౌర్జన్యాలు చేస్తుందని చెప్పారు. అమరావతి శంకుస్థాపనకు చెంబుడు మట్టి, గ్లాసుడు యమునా నది కలుషిత నీరు తెచ్చి ప్రధాని మోడీ అవమానించారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిధులు ఇస్తామని మాట తప్పిన సంగతిని చలసాని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనను భారత్, పాకిస్తాన్ మధ్య వివాదంగా మాట్లాడిన ఎంపీ తేజస్వి సూర్యపై చలసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కొన్ని విభేదాలు ఉన్నా తామంతా ఒకే తల్లి బిడ్డలమని ఆయన చెప్పారు. గుజరాత్ రాష్ట్రానికి చెందిన మార్వాడి వ్యాపారులకు పవన్, జగన్, చంద్రబాబు మద్దతు మానుకోవాలని సూచించారు. పునర్విభజన బిల్లును తెలంగాణ సీఎం రేవంత్, ప్రతిపక్ష పార్టీ నేత హరీష్ రావులు వ్యతిరేకిస్తున్న సంగతిని వారు గుర్తు చేస్తున్నారు. గతంలో ఆంధ్ర రాష్ట్రాన్ని బీజేపీ మోసం చేసిందని అందుకు మన రాష్ట్రానికి చెందిన ఎంపీలు గాడిదలు కాస్తున్నారా అంటూ పవన్ ప్రశ్నించారని ఇప్పుడు ఆయనలో ఆ ప్రశ్నించే తత్వం ఏమైందని శ్రీనివాస్ అడిగారు. మన రాష్ట్రంలో ఉన్న గ్యాస్ గుజరాత్ వ్యాపారులకు వెళ్లిపోతుందని అది 50 శాతం రాయితీతో ఆంధ్రాలో ఉన్న ప్రజలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. మహిళా బిల్లు పేరుతో పునర్విభజన బిల్లును తీసుకొచ్చి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయబోతున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దక్షిణాది పార్టీలందరూ ఏకమై ఎదుర్కోవాలని చలసాని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు, ఆప్ రాష్ట్ర నాయకులు కె కృష్ణ మోహన్, సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, నాయకులు బుల్లి రాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక పాతికేళ్లు విద్య పట్ల ఏకాగ్రత సాధిస్తే అది నూరేళ్లు బంగారు బాటే

-తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం ఎస్సీ గురుకుల పాఠశాలలో మహిళా భద్రత అవగాహన కార్యక్రమాన్ని సి ఐ తిరువూరు గిరిబాబు, ఎస్ ఐ విసన్నపేట అర్జునరాజు నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం బి డి శ్యామల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీఐ గిరిబాబు మహిళా భద్రత సదస్సు కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ 25 ఏళ్ళు ఏకాగ్రతతో విద్యా రంగంలో పొలాలు సాధించేందుకు కృషి చేయటం వలన నిండు నూరేళ్లు ప్రతి ఒక్కరు బంగారు జీవితాన్ని పొందేందుకు పునాది వేసుకున్న వారు అవుతారని సి ఐ గిరిబాబు గురుకుల పాఠశాల బాలికలను ఉద్దేశించి చెప్పారు. ఒక కప్పల రాజ్యంలో రాజు ఎన్నికకు పరీక్ష పెట్టారని నిలువు స్థంభం పైకి ఎక్కిన కప్పను రాజుగా చేయడానికి పెద్దలు అంగీకరించారని అక్కడ ఉన్న కప్పలు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అదే సమయంలో కొన్ని జారిపోతున్నాయని మరికొన్ని మనకెందుకులే అని వెనకడుగు వేశాయని ఇంకొన్ని ఏమీ చేయకుండా దూరంగా ఉండే ఎక్కుతున్న వాటిని జారుతున్న వాటిని చూస్తూ కామెంట్స్ చేస్తున్నాయని అదే సమయంలో ఒక కప్ప ఏకాగ్రతతో పైకి ఎక్కటం జరిగిందని ఆ కప్పను రాజుగా ఆ ప్రాంత ప్రజలు పెద్దలు ఎన్నిక చేసుకోవడం జరిగిందని కొసమెరుపు విషయం ఏమిటంటే గెలిచిన కప్పకు చెవులు వినపడని అంటే దీని అర్థం మన పక్క జరిగే విషయాలను పట్టించుకోకుండా కొత్త ఆకర్షణలకు లోను కాకుండా ఏకాగ్రతతో చదువుకుంటే ప్రతి ఒక్క విద్యార్థి ఐఏఎస్ ఐఎఫ్ఎస్ ఐ ఆర్ ఎస్ ఐపీఎస్ వంటే ఉద్యోగాలు సాధించవచ్చని నేటి సమాజంలో ప్రభుత్వపరంగా ఉచితంగా మనకు అందించే విద్య వలన గురుకుల పాఠశాలలో ప్రభుత్వం అందించే సౌకర్యాలు వలన పోటీ పరీక్షలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు మనశీ సాధించడంతో మనతోపాటు మన కుటుంబాలకు కూడా ఆర్థిక భరోసా అందించిన వాళ్ళమవుతామని ఆయన చెప్పారు. ప్రతి విషయంపై అవగాహన ఉండాలని ఆయన అన్నారు. ఎస్ ఐ అర్జునరాజు మాట్లాడుతూ పనిలేని పోకిరీలు వెంటపడతారని చినిగిన ప్యాంట్లు ఒంటిపై టాటూలు చింపిరి జుట్టు చెవికి రింగు వంటి వాటిని అలంకరణలుగా ధరించి రోడ్ల వెంట పడుతూ ఉంటారని అలాంటి ఆకర్షణలకు లోను కాకుండా చదివే లక్ష్యంగా క్రమశిక్షణతో చదవడం వలన కన్నవారికి ఉన్న ఊరికి చదువు చెప్పిన విద్యాసంస్థకు మంచి పేరు తెచ్చిన వాళ్ళం అవుతామని అదే సమయంలో సెల్ ఫోన్ ఉంది కదా అని ప్రతి యాప్ కు కనెక్ట్ కాకూడదని దానివలన సైబర్ క్రైమ్ కు లోనై ఆర్థిక నష్టం జరిగే పరిస్థితి ఉంటుందని ఆయన తెలియజేశారు . 19 30 నెంబర్ సైబర్ క్రైమ్ కు వెంటనే డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గురుకుల పాఠశాల స్థలదాత గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు అలియాస్ బుడ్డయ్య మాట్లాడుతూ తన ఆలోచన తన లక్ష్యం నరసాపురం గ్రామం విద్యారంగంలో ఒక ఐకాన్ గా ఎదగాలని భావిస్తున్నానని ఇంటర్మీడియట్ పరీక్షలలో తెలుగులో నలుగురు విద్యార్థులకు గురుకుల పాఠశాలలో చదువుకున్న వారికి రావడం సంతోషంగా ఉన్నదని ఆయన చెప్పారు. పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారికి కార్యక్రమానికి హాజరైన పెద్దలు ద్వారా బహుమతులు అందించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిఐ గిరిబాబు ఎస్ఐ అర్జున రాజు, స్థలదాత గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావులకు తమ విద్యా సంస్థ తరపున సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

# వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

-గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి





**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో ఏప్రిల్ 16న "మమతల పందిరి సేవా సమితి" ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం కమల కుమారి, ఆశా వర్కర్స్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ద్వారా గ్రామ ప్రజలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ సోదరుడు యార్లగడ్డ సతీష్ మాట్లాడుతూ వీరవల్లి గ్రామంలో మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో గత నాలుగు సవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న ఈ చలివేంద్రం ఎంతో అభినందనీయం అని పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల నేపథ్యంలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే ఆలోచనతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలుస్తోందన్నారు. ప్రత్యేకంగా ఏ ఎన్ ఎమ్ కమల కుమారి, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ పాల్గొని ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం సేవా భావానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి అని అన్నారు. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకులు, అధ్యక్షులు లంక రమేష్ ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామ ప్రజలు, పాదచారులు, వాహనదారులకు దాహార్తి తీరుస్తుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలకు నా పూర్తి సహకారం ఉంటుంది అని అన్నారు. మమతల పందిరి సేవా సమితి వ్యవస్థాపకుడు లంక రమేష్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం మమతల పందిరి ద్వారా కొనసాగిస్తామని తెలిపారు. అలాగే మమతల పందిరి సేవ సమితి నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం కొనసాగిన అన్ని రోజుల్లో ఉచితంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాపులపాడు మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, గుండపనేని బుజ్జి, కొమ్మారెడ్డి రాజేష్, లంక సురేంద్ర మోహన్ బెనర్జీ, కలపాలం నాని బాబు, లంక అజయ్, కలపాల రాజబాబు అమృతపల్లి సూర్యనారాయణ,పిల్ల రామారావు, మండాది రవీంద్ర, మోర్ల కనకారావు, మమతల పందిరి గ్రూప్ అడ్మిన్ రాధిక నాయుడు, రత్న బబులు, పునుకొల్లు తేజ, లంక ఉపేంద్ర ఏ ఎన్ ఎం కమల కుమారి, ఆశా వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యత్ర నార్యంతు పూజ్యతే తత్రు రమంత దేవత

-బి జె పి ఎన్ టీ ఆర్ జిల్లా కార్యదర్శి కల్లూరి శ్రీవాణి..



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళాపక్ష పాతి, మహిళల కోసం మహిళలందరికీ అన్ని రంగాలలో తన సత్తా చాటుతూ అగ్రగామిగా నిలిచిన నారీమణికి ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దార్శనికతతో "నారీ శక్తి వందన్ అధినియం" ద్వారా చట్టసభల్లో 33 శాతం మహిళల కోసం పార్లమెంట్లో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎన్ టీ ఆర్ జిల్లా బి జెపి కార్య దర్శి కాల్లురి శ్రీ వాణి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఎప్పటినుంచి ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న మహిళలకి పెద్దపీట వేస్తూ. చట్టసభలలో కూడా అగ్రస్థానం దక్కనుంది. మహిళా సాధికారతకు ఇది నిజమైన స్వర్ణయుగం.. ఆడది అబల కాదు సభల అంటూ వంటింటికీ పరిమితం కాకుండా మహిళ ల కు ధైర్యాన్ని ఇచ్చి ఆర్థిక మంత్రిత్వ శాఖలో నిర్మల సీతారామన్ ఒక మహిళ గా ఆపరేషన్ సింధూర్లో మహిళలే ప్రాధాన్యతగా మహిళలందరికి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశ పెడుతున్న నరేంద్ర మోడి కి ధన్యవాదాలు తెలియ చేసుకుంతున్నా అని బీజేపీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కల్లూరి శ్రీ వాణి తెలిపారు..

# నరసింహ యాదవ్ కు అభినందనలు తెలిపిన యాదవ సోదరులు



**తిరుపతి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా నరసింహ యాదవ్ ను తిరుపతిలోని పలువురు యాదవ సోదరులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ నాయకులు శంకర్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ కష్టకాలంలో కూడా పార్టీకి అండగా నిలిచిన నరసింహ యాదవ్ కి ఈ పదవి దక్కడం ఆనందంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీని పంచప్రాణాలుగా భావిస్తూ పనిచేసే నరసింహ యాదవ్ కు సముచిత స్థానం లభించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం సుబ్బు యాదవ్ మాట్లాడుతూ నరసింహ యాదవ్ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించి స్థానికంగా మంచి పేరు సాధించుకున్నారని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా,తుడా చైర్మన్ గా, రాష్ట్ర కార్యదర్శిగా ,టిడిపి ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా, తిరుపతి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులుగా, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా వివిధ పదవులలో పనిచేసి గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి నరసింహ యాదవ్ నిరంతరం కృషి చేశారని ఆయన కొనియాడారు. సామాజిక సేవతోపాటు పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో ముందుండి పని చేస్తూ ,ప్రజా సమస్యలు ప్రతిపక్షాల వైఖరిని ప్రజల్లో తీసుకెళ్లడంలో చురుకుగా వ్యవహరించారని వారు తెలియజేశారు. నరసింహా యాదవ్ కు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించడం పై ఈశ్వర్ యాదవ్, సురేష్ యాదవ్, పలువురు యాదవ ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.

# అభివృద్ధి సహాయ కమిటీ పర్యవేక్షణలో గ్రామసభ సమావేశం



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామసభ కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారి చిన్నరాట్నాలు అధ్యక్షతన జరిగింది. పారిశుధ్యం వీధిలైట్లు త్రాగునీరు తదితర అంశాలపై అభివృద్ధి సహాయక కమిటీ అనుబంధంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిటీ సభ్యులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), నెక్కలపు శ్రీనివాసరావు( డాబా శ్రీను ), కుక్కడపు వెంకట నాగేశ్వరరావు, ఆకుల రాధాకృష్ణ, సంబారు నాగలక్ష్మి, కొంగల శ్రీనివాసరావు, గద్దల ప్రసాదు, అబ్బినేని మల్లికార్జునరావు తదితరులు హాజరైనట్లు ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు.

# దేశంలో తొలిసారిగా మన మిత్ర పేరుతో ఏపీ వాట్సాప్ గవర్నెన్స్ యాప్ - ఎంపీడీవో చిన్న రాట్నాలు



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** మన దేశంలో తొలిసారిగా మనమిత్ర పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ యాప్ కు శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో చిన్నరాట్నాలు తెలియజేశారు. ప్రభుత్వ అధికారిక వాట్సాప్ నంబర్ 9552300009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఈ అకౌంట్ ద్వారా పౌర సేవలను పొందటానికి ప్రజల నుండి వినతుల స్వీకరించేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని వీలుగా ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ ను అందరికీ అవగాహన కల్పించాలని సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో చిన్న రాట్నాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు శివకుమార్ రామ్మోహన్ లు పాల్గొన్నారు.



మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు యాదవ్ టీడీపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నిక కాబడినందుకు వారిని, వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలసి యాదవ యువసేన నుండి జాజుల మహేష్ అండ్ టీం శుభాకాంక్షలు తెలిపినట్లు కొలుసు చందు యాదవ్ తెలిపారు...

**-విజయవాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :**

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ):శేరిలింగంపల్లి, మియాపూర్,ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని డివిజన్లలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్,సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని గాంధీ సూచించారు.కాలనీల్లో రోడ్ల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నాలాల పూడికతీత,విస్తరణ పనులను వేగవంతం చేసి వరద ముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో సిఎంసి ఇంజనీరింగ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కేసులు మల్కాజిగిరి కోర్టుకు మార్చాలి...

**జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ, న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్.**



జవహర్ నగర్, ఏప్రిల్ 17:(వార్తా ప్రభ)జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయ్యే క్రిమినల్ కేసులను మేడ్చల్ కోర్టు బదులు సమీపంలోని మల్కాజిగిరి జిల్లా కోర్టుకు మార్చాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీ, న్యాయవాది దుర్గం సాయినాథ్ గౌడ్ కోరారు. ఈ మేరకు జవహర్ నగర్ ఇన్ స్పెక్టర్ సైదులుకు వినతిపత్రం సమర్పించారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థ ఈ అంశంపై తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జవహర్‌నగర్ ప్రాంతం పరిపాలనపరంగా కాప్రా మండల పరిధిలోకి వస్తుండగా, సివిల్, ఫ్యామిలీ కేసులు మల్కాజిగిరి కోర్టు పరిధిలోనే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. అయితే క్రిమినల్ కేసులను మాత్రం దూరంలో ఉన్న మేడ్చల్ కోర్టుకు కేటాయించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత జిల్లాలు, మండలాలు విస్తరించినట్లే న్యాయస్థానాలు, పోలీస్ స్టేషన్ల పరిధుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పటికీ, జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ కోర్టు పరిధిలో మార్పులు చేయకపోవడం అన్యాయమన్నారు. ప్రతి సంవత్సరం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సుమారు 1500 నుంచి 2000 వరకు కేసులు నమోదవుతున్నాయని, ఒక్కో కేసులో పలువురు సాక్షులు ఉండటంతో వారిని మేడ్చల్ కోర్టుకు తీసుకెళ్లడం కష్టసాధ్యమవుతుందన్నారు. మేడ్చల్ కోర్టు జవహర్‌నగర్ నుంచి 30 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉండటం వల్ల సాక్షులు, ఫిర్యాదుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మేడ్చల్ కోర్టుకు వెళ్లేందుకు ప్రత్యక్ష బస్సు సౌకర్యం లేకపోవడం, రెండు, మూడు బస్సులు మారాల్సి రావడం వల్ల ఆలస్యాలు జరుగుతున్నాయని, దీంతో వారెంట్లు జారీ కావడం, కేసులు డిస్మిస్ అవుతున్న ఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతాలు అల్వాల్, కుషాయిగూడ, కీసర పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండగా, వాటికి సంబంధించిన కేసులు మల్కాజిగిరి కోర్టులోనే విచారణ జరిగేదని గుర్తుచేశారు. అప్పట్లో కోర్టు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో ప్రజలకు సౌకర్యంగా ఉండేదని చెప్పారు.

## ఒదిగి ఉండు, ఎదిగి చూడు!!




వ్యాధులు వస్తే వైద్యుడు నయం చేయగలడు
మందులు వేస్తే జ్వరం తగ్గిపోవును
కానీ మనసును పట్టిన ఈ వ్యాధికి
ఏ వైద్యుని దగ్గర మందు లేదు!!
అహంకారం అనే విషపు తీగ అల్లుకుపోతే
మనిషి మనిషిగా మిగలడు మిత్రమా
కళ్లకు కమ్మిన గర్వపు తెర వల్ల
ఎదుటివారి మంచి కనబడదు!!
సోకిన వాడు నవ్వును మరిచిపోతాడు
సంతోషం అతని గుమ్మం తొక్కదు
తాను బాధపడుతూ అందరినీ బాధిస్తాడు
తన నీడలో ఎవరూ ఎదగనీయడు!!
వినయం అనే దీపం వెలిగిస్తే చాలు
అహంకారపు చీకటి పారిపోవును
చిన్న మాట చాలు గాయం చేయడానికి
చిరునవ్వు చాలు మనసు గెలవడానికి!!
ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండమన్నారు
చెట్టు వంగితేనే ఫలములు దొరుకును
నే గొప్ప అనే భ్రమ వీడితే
లోకమంతా మనతో నడుస్తుంది!!
అహంకారాన్ని జయించిన నాడు
మనిషి దేవుడవుతాడు ఈ నేలపైన
సంతోషంగా బతుకు, బతికించు
అదే జీవితానికి అసలైన అర్థం!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని, 9849555485

# హైదరాబాద్‌లో వినోద విప్లవం

**● రాంబో సర్కస్ గ్రాండ్ ఎంట్రీ ● ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్**







హైదరాబాద్ : ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి) దేశ వ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన రాంబో సర్కస్ ప్రపంచ సర్కస్ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో ప్రారంభమైంది. వినూత్న ప్రదర్శనలు, అంతర్జాతీయ స్థాయి కళాకారులతో ప్రేక్షకులను అలరించే ఈ సర్కస్, నగర ప్రజలకు ప్రత్యేక వినోదాన్ని అందిస్తోంది. చెన్నై, బెంగళూరు, ముంబై, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో విజయవంతమైన ప్రదర్శనల అనంతరం రాంబో సర్కస్ హైదరాబాద్లో మరింత గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సర్కస్ ప్రదర్శనలు హైదరాబాద్ లోని శ్రీ సత్యసాయి నిగమాగమం ఆడిటోరియంలో ఈ నెల 10 నుండి 19వ తేదీ వరకు జరుగుతాయి. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలతో వారి తల్లిదండ్రులతో కలిసి ఆయన వీక్షించారు.ప్రదర్శనల్లో రింగ్ హెడ్ బ్యాలెన్స్, హ్యూమన్ స్లింకీ, నైఫ్ త్రో, రోలా బోలా, క్విక్ చేంజ్, ఏరియల్ రోప్, స్కేటింగ్ వంటి అనేక వినూత్న, ఉత్కంఠభరిత యాక్ట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. విదేశీ కళాకారుల ప్రత్యేక విన్యాసాలు ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణగా నిలుస్తున్నాయి. అత్యాధునిక లైటింగ్, లేజర్ షోలు, ఎల్ ఈ డీ డాన్స్ ప్రదర్శనలు, శ్రావ్యమైన సంగీతం, సాంకేతిక సౌకర్యాలతో ఈ సర్కస్ ప్రదర్శనలు కుటుంబ సమేతంగా ఆస్వాదించగల వినోదంగా రూపుదిద్దుకున్నాయి. సుమారు 1 గంట 40 నిమిషాలపాటు సాగే ఈ ప్రదర్శనలు చిన్నారుల నుండి పెద్దల వరకు అందరినీ అల్లరిస్తున్నాయి. సోమవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 1 గంట, సాయంత్రం 4 గంటలు, రాత్రి 7 గంటలకు ప్రదర్శనలు ఉండగా, శని, ఆదివారాల్లో ఉదయం 11 గంటలతో పాటు నాలుగు షోలు జరుగుతున్నాయి. టికెట్లు ఆన్ లైన్ లో బుక్ మై షో ద్వారా, ప్రదర్శన వేదిక వద్ద అందుబాటులో ఉన్నాయి. 1991లో స్థాపించబడిన రాంబో సర్కస్, భారత సర్కస్ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. సాంప్రదాయ సర్కస్ కళలను ఆధునిక సాంకేతికతతో మేళవిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రాంబో సర్కస్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. నగర ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై ఈ అద్భుత వినోదాన్ని ఆస్వాదించాలని నిర్వాహకులు సుజిత్ దిలీప్, మామిడాల సంపత్ కోరారు.

# ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికుల 'రుధిర' గాథ!!

**● జాడా పత్తా లేని రిస్క్ అలోవెన్స్ ● ప్రాణం అరచేతిలో.. కానీ 'రిస్క్' గుర్తింపు లేదు ● దాహార్తికి కన్నీరే దిక్కు ● ఫ్లెక్సీలకే పరిమితమైన 'సేఫ్టీ'.. ఆచరణలో.....? ● ప్రశ్నించేవారు లేరనే ధీమా మీడియాతో 'కమ్యూనికేషన్' నిల్ ● మూగబోయిన మేనేజ్‌మెంట్ సమస్యల పరిష్కారం ఎన్నడు?**




పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)ఎరువుల కర్మాగారం చిమ్నీల నుండి వచ్చే పొగ లాభాల దిశగా పరుగులు తీస్తుండవచ్చు కానీ, అదే కర్మాగారం పునాదుల్లో నలిగిపోతున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు మాత్రం కన్నీటి సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నాయి. దేశానికి అన్నం పెట్టే ఎరువులను తయారు చేసే క్రమంలో.. తమ జీవితాలను ఫణంగా పెడుతున్న ఆర్ఎఫ్‌సీఎల్ కార్మికుల వ్యథ వర్ణనాతీతం.

**ప్రాణం అరచేతిలో.. కానీ 'రిస్క్' గుర్తింపు లేదు** నిరంతరం ప్రమాదకరమైన రసాయనాలు, యంత్రాల మధ్య విధులు నిర్వహించే కార్మికులకు కనీస రిస్క్ అలవెన్స్ అందకపోవడం గమనార్హం. ప్రాణాలకు గ్యారెంటీ లేని చోట పనిచేస్తున్నా, వారి కష్టానికి తగిన ప్రతిఫలం గానీ, అదనపు ప్రయోజనాలు గానీ లేకపోవడం వారిని మానసిక వేదనకు గురిచేస్తోంది. "మేము యంత్రాలం కాదు.. మాకూ కుటుంబాలు ఉన్నాయి" అనే వారి ఆక్రందన

**యాజమాన్యం చెవిన పడటం లేదు.** దాహార్తికి కన్నీరే దిక్కు కోతులు ఈత కొట్టిన నీరే వీరికి గతి. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే.. పనిచేసే చోట కనీసం సురక్షితమైన తాగునీరు కూడా కరువైంది ఈ మధ్య కాలంలో. కార్మికులు తమ ఇళ్ల నుండి బాటిళ్లలో నీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో యాజమాన్యం బయట వాటర్ ప్లాంట్ల నుండి నీరు అందజేస్తున్నది. ఇక ప్లాంట్‌లోని వాటర్ ట్యాంకు పరిస్థితి మరీ ఘోరం. మూతల్లేని ట్యాంకుల్లో కోతులు స్నానాలు చేస్తున్నా, ఈతలు కొడుతున్నా అవే నీటిని కార్మికులు ముఖాలు కడుక్కోవడానికి, ఇతర అవసరాలకు వాడుకోవాల్సి వస్తోంది. ఆ కలుషిత నీటి వల్ల చర్మ వ్యాధులు సోకుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఫ్లెక్సీలకే పరిమితమైన 'సేఫ్టీ'.. ఆచరణలో శూన్యం**
కోట్లాది రూపాయల టర్నోవర్ ఉన్న సంస్థలో భద్రతా అవగాహన(సేఫ్టీ అవేర్నెస్)కేవలం గోడల మీద ఉన్న ఫ్లెక్సీలకే పరిమితమైంది. ఆర్భాటంగా ప్రచార చిత్రాలు వేయడం తప్ప, క్షేత్రస్థాయిలో కార్మికులకు రక్షణ కల్పించే చర్యలు శూన్యమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయడం తప్ప, ముందుస్తు రక్షణ చర్యలు తీసుకోవడంలో యంత్రాంగం విఫలమవుతోంది.

**ప్రశ్నించేవ్వారు లేరనే ధీమా మీడ్యియాతో 'కమ్యూనికేషన్' నిల్**
ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యం తీరు "ప్రశ్నించే గొంతుకలను దరిచేరనివ్వం" అన్నట్లుగా ఉంది. ఒక బాధ్యతాయుతమైన ప్రభుత్వ రంగ సంస్థలో ఏం జరుగుతుందో ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేయాల్సిన కనీస బాధ్యత యాజమాన్యంపై ఉంటుంది. కానీ ఇక్కడ పరిస్థితి భిన్నం. మీడియాతో కమ్యూనికేషన్ అనేది పూర్తిగా సున్నా (నిల్). నెలకు ఒకసారి కాదు కదా.. కనీసం సంవత్సరానికి ఒక్కసారి కూడా ప్రెస్ మీట్ నిర్వహించిన పాపాన పోలేదు. కార్మికుల సమస్యలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే యాజమాన్యం మీడియా ముందుకు రావడానికి జంకుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభమైన మీడియాను సైతం ఖాతరు చేయకుండా.. తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వారి మొండి వైఖరికి నిదర్శనం.

**ఈ గోస తీరేదెన్నడు?** చెమటను చిందించి, ఆరోగ్యాన్ని పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్న కార్మికుల పట్ల ఇంతటి నిర్లక్ష్యమా? ఇంటి నుండి నీళ్ల సీసా మోసుకొస్తూ, పనిలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న వీరి సమస్యలు పరిష్కారం అయ్యేది ఎప్పుడు?"మేము అడుగుతోంది విలాసాలు కాదు.. కనీస మానవ హక్కులు. తాగడానికి సురక్షితమైన నీరు, చేసే పనికి తగిన భద్రత, మా కష్టానికి తగిన గుర్తింపు." – ఇది ఒక సగటు కార్మికుడి గుండె ఘోష.
సంబంధిత అధికారులు, యాజమాన్యం తక్షణమే స్పందించి, కార్మికుల ఆరోగ్యంతో, జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలి. వారి గోస తీర్చి, మెరుగైన సౌకర్యాలు కల్పించినప్పుడే సంస్థ అభివృద్ధికి నిజమైన అర్థం ఉంటుంది.

# ప్రాణసంకటంగా మారుతున్న స్క్రాప్ లారీలు

**● నిబంధనలు గాలికొదిలేసిన వైనం!లి ● హైవేలపై భయం భయంగా వాహనదారుల ప్రయాణం**
**● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు : సామాజికవేత్త పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్**



మెదక్/చేగుంట, ఏప్రిల్ 17, (వార్తాప్రభ) : మెదక్ జిల్లా చేగుంట మండలం గుండా హైవే రోడ్డుపై వెళ్లే స్క్రాప్ లారీలు వాహనదారులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఇనుప స్క్రాప్, స్టీలు వ్యర్థాలను లోడ్ చేసుకుని వెళ్తున్న వాహనాలు మృత్యుశకటాల్లా మారుతున్నాయి. తాజాగా, రామాయంపేట వెళ్తుండగా సామాజిక మరియు పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ కంటపడిన ఈ దృశ్యం రోడ్డు భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**సేఫ్టీ లేదు.. తార్పాల్ అసలే లేదు** హైవేపై స్టీల్ తయారీ కంపెనీలకు వెళ్లే ఈ లారీలు ఇనుప చువ్వలు, పదునైన ఇనుప ముక్కలను పరిమితికి మించి నింపుతున్నాయి. లోడ్ పై కనీసం తార్పాల్ కట్టకపోవడంతో, ప్రయాణంలో ఇనుప ముక్కలు రోడ్డుపై పడుతున్నాయి. ఈ ఇనుప ముక్కలు బైకులు, కార్ల టైర్లకు గుచ్చుకుని టైర్లు పేలిపోతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో మహిళలు, కుటుంబాలతో ప్రయాణించే వారు నిర్మానుష్య ప్రాంతాల్లో వాహనాలు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**సీజ్ చేసి భారీ జరిమాన్యాలు విధించ్యాలి** ఈ అరాచకంపై కోల రవీందర్ ముదిరాజ్ తీవ్రంగా స్పందించారు. రవాణా శాఖ, పోలీసులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఇటువంటి వాహనాలపై తక్షణమే దృష్టి సారించాలి. నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను సీజ్ చేసి భారీ జరిమానా విధించడమే కాకుండా, బాధ్యులైన డ్రైవర్లను జైలుకు పంపాలి.

**కంపెనీలకు కఠిన ఆదేశాలు ఇవ్వ్యాలి** కేవలం వాహనదారులనే కాకుండా, ఆ స్టీల్ కొనుగోలు చేసే కంపెనీలను కూడా బాధ్యులను చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సేఫ్టీ నిబంధనలు పాటించని వాహనాలను కంపెనీ లోపలికి అనుమతించకూడదని ప్రభుత్వం నుండి గట్టి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఇటువంటి ధోరణికి అడ్డుకట్ట వేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు

## కోడూరు పిఎస్ఎస్ చైర్మన్ కరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



కోడూరు, ఏప్రిల్ 17( వార్తా ప్రభ) : మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి తనయుడు, యువ నేత వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి . కోడూరు పిఎస్పీఎస్ చైర్పర్సన్ పూతబోయన కరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య పాల్గొన్నారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కేకలు పార్టీ నేతలు కట్ చేసి అనుదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కోడూరు పట్టణాధ్యక్షుడు కోట రాంబాబు,బడే భవనారాయణ, రేపల్లె రవీంద్ర, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, ముద్దినేని చంద్రరావు, మల్లా వెంకటేశ్వరరావు, కడవకొల్లు మల్లీ,రతన్ కుమార్, మంగళగిరి శ్రీనివాసరావు, బెల్లంకొండ సుబ్బయ్య,బచ్చు పూర్ణచంద్రరావు, పెద్ది బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి!!

**● పరిశుభ్రత, సదుపాయాల పెంపుపై దిశానిర్దేశం**
**● రోగుల సౌకర్యాల కోసం బెడ్ స్ట్రెంగ్త్ పెంపు సూచన**
**● ల్యాబ్, ఎమర్జెన్సీ సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి**
**● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం రామగుండంలోని గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలోని మెడికల్ ఓపీ, న్యూ బ్లాక్, ఐసీయూ, ఎమర్జెన్సీ విభాగాలు, డ్యూటీ డాక్టర్ల గదులను సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు పనులను వేగంగా పూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, శానిటేషన్ మెరుగుపరచాలని సంబంధిత ఏజెన్సీకి సూచించారు. రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బెడ్ స్ట్రెంగ్త్ పెంచాలని అన్నారు. మెడిసిన్ విభాగానికి అదనంగా ఓపీ బ్లాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. ల్యాబ్ యంత్రాలు, ఏసీ వంటి పరికరాల్లో లోపాలు ఉంటే వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రిలో సేవలు మరింత మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పర్యటనలో డాక్టర్లు కృపాబాయి, రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## లవ్ జిహాద్ వ్యతిరేకంగా బజరంగ్ దళ్ ఉద్యమం!!

**● హిందూ సమాజ రక్షణకు కట్టుబాటు అని నేతల హెచ్చరిక ● నిరసన ర్యాలీలు, నినాదాలతో ఉద్రిక్తత ● కఠిన చర్యలకు డిమాండ్**



పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూ యువతులపై జరుగుతున్న వేధింపులకు నిరసనగా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా లక్ష్మీనగర్ నుంచి చౌరస్తా వరకు ర్యాలీ చేపట్టి ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న అసాంఘిక సంఘటనలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. లవ్ జిహాద్ పేరుతో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాసిక్‌లోని ఐటీ సంస్థ ఘటనను ఉదాహరణగా ప్రస్తావిస్తూ ఇటువంటి సంఘటనలు పెరుగుతున్నాయని అన్నారు. అక్రమ ఆక్రమణలు, అటవీ, ప్రభుత్వ భూముల ఆక్రమణ, ఆహార పదార్థాల అపవిత్రం వంటి అంశాలను కూడా ప్రస్తావించారు. కొన్ని ప్రాంతాల్లో హిందూ కుటుంబాలపై వేధింపులు జరుగుతున్నాయని ఆరోపించారు. గిరిజన బాలికలపై అకృత్యాలు జరుగుతున్నాయని అన్నారు. దేశ సామరస్యానికి భంగం కలిగించే చర్యలను ఖండించారు. ఇటువంటి పరిణామాలపై ప్రజల్లో చైతన్యం అవసరమని పిలుపునిచ్చారు. హిందూ సమాజ రక్షణలో ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత మార్పిడి నిరోధక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20న 'దరువు జాతర'ను విజయవంతం చేయండి: మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, ఏప్రిల్ 17, (వార్తాప్రభ) :దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక రజతోత్సవ వేడుకల సందర్భంగా ఈనెల 20న రవీంద్ర భారతిలో నిర్వహి ంచనున్న 'దరువు జాతర'ను జయప్రదం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఈ వేడుకలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆయన విడుదల చేశారు.

**25 ఏళ్ల సాంస్కృతిక ప్రస్థానం** దరువు సంస్థ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది కళాకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి కోరారు. తెలంగాణ సంస్కృతిని, కళలను కాపాడటంలో ఇటువంటి వేదికలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న, దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న, సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కాజా పాషా,
తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటిచెప్పేలా ఈ జాతరను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఎడిటోరియల్

## దేశాన్ని కాటేస్తున్న నిరుద్యోగ రక్కసి.. గతం కంటే పెరిగిన తీరు..!


: భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని ఒకవైపు గణాంకాలు చెబుతున్నా, క్షేత్ర స్థాయిలో నిరుద్యోగ రక్కసి కోరలు చాస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. తాజా నివేదికల ప్రకారం, 2026. మార్చిలో దేశవ్యాప్త నిరుద్యోగ రేటు 5.1 శాతానికి చేరుకుంది. ముఖ్యంగా ఉద్యోగాల కోసం ఆశగా నగరాలకు వచ్చే యువతకు నిరాశే ఎదురవుతోంది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగిత పెరుగుదల కేవలం సంఖ్యలకే పరిమితం కాకుండా, ఒక సామాజిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం కనిపిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో తీవ్రత.. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లోనే నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. గత నెలలో 6.6 శాతంగా ఉన్న పట్టణ నిరుద్యోగ రేటు, ఇప్పుడు 6.8 శాతానికి పెరిగింది. మెరుగైన జీవితం కోసం, సాఫ్ట్‌వేర్ లేదా సర్వీస్ రంగాల్లో ఉద్యోగాల కోసం యువత పెద్ద ఎత్తున నగరాలకు వలస వెళ్తున్నారు. కానీ, అక్కడ ఉన్న ఖాళీలు మరియు వస్తున్న అభ్యర్థుల సంఖ్యకు మధ్య సమతుల్యత దెబ్బతింది. ప్రపంచ వ్యాప్త ఆర్థిక అనిశ్చితి, ఏఐ ప్రభావం వల్ల కొన్ని రంగాల్లో నియామకాలు మందగించడం పట్టణ నిరుద్యోగంపై నేరుగా ప్రభావం చూపుతోంది. ప్రస్తుత తరం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య 'చదువుకున్న నిరుద్యోగుల' సంఖ్య పెరగడం. సాధారణ డిగ్రీలే కాకుండా, ఇంజినీరింగ్, ఎంబీఏ వంటి వృత్తి విద్యా కోర్సులు చేసిన వారు కూడా తమ అర్హతకు తగ్గ ఉద్యోగం దొరకక ఇబ్బంది పడుతున్నారు. పీజీలు, పీహెచ్‌డీలు చేసిన వారు కూడా చిన్నపాటి ప్యూన్ లేదా అటెండర్ ఉద్యోగాల కోసం పోటీ పడటం మన విద్యా వ్యవస్థ మరియు ఉపాధి రంగం మధ్య ఉన్న అగాధాన్ని సూచిస్తోందిఉద్యోగ మార్కెట్‌లో మారుతున్న సమీకరణాలు కంపెనీలు ఇప్పుడు కేవలం డిగ్రీలను చూసి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారికి కావాల్సిన నిర్దిష్ట నైపుణ్యాలు అభ్యర్థుల్లో ఉండడం లేదు. విద్యా సంస్థల్లో బోధించే పాఠ్యాంశాలకు, పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యాలకు పొంతన లేకపోవడం వల్ల కంపెనీలు నియామకాలను నిలిపివేస్తున్నాయి లేదంటే తగ్గించుకుంటున్నాయి. మరోవైపు, కొత్తగా మార్కెట్‌లోకి వస్తున్న ఏఐ టూల్స్ వల్ల కొన్ని సంప్రదాయ ఉద్యోగాల ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. యువత శ్రమశక్తిని సద్వినియోగం చేసుకోలేకపోతే అది దేశానికి పెద్ద నష్టంగా మారుతుంది. నిరుద్యోగం పెరగడం వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది, ఇది మళ్లీ మార్కెట్‌లో డిమాండ్‌ను తగ్గించి ఆర్థిక వ్యవస్థ మందగమనానికి దారితీస్తుంది. ఇది ఒక విషవలయంలా మారుతోంది. నిరుద్యోగాన్ని అరికట్టాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, ప్రైవేట్ రంగంలో మరిన్ని పెట్టుబడులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. యువతకు ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ట్రైనింగ్ ఇవ్వాలి. యువత ఉద్యోగాల కోసం వెతకడం కంటే, ఉద్యోగాలను సృష్టించే పారిశ్రామికవేత్తలుగా మారేలా ప్రోత్సహించాలి. సర్వీస్ రంగంపైనే భారం వేయకుండా, తయారీ రంగాన్ని బలోపేతం చేస్తే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుంది.

## సుజనా చౌదరి కార్యాలయంలో ఎల్వోసీ అందచేత..





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్17 :(వార్తా ప్రభ ప్రతినిధి ).** చిట్టినగర్ 47 వ డివిజన్ కు చెందిన పిల్లా జనార్ధనరావు గుండె వాల్వ్ ల సమస్యతో బాధపడుతున్నాడు.. ఆయనకు సర్జరీ కోసం 8,50,000 /- రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు. తెలిపారు. ఆర్థికంగా స్తోమత లేకపోవడంతో ఆయన ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించారు.. ఎమ్మెల్యే సుజనా చౌదరి వైద్య ఖర్చుల నిమిత్తం సాయం చేయాలని సీఎం సహాయ నిధికి లేఖ రాసారు.. అందుకు సంబంధించిన ఎల్వోసీ పత్రాలను శుక్రవారం భవానీపురం ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయంలో బాధితుడి కుటుంబ సభ్యులకు అంద చేశారు.. కార్యక్రమంలో 47 వ డివిజన్ టిడిపి అధ్యక్షులు నాగోతి రామారావు, 46వ డివిజన్ టిడిపి ప్రెసిడెంట్ పోతినేని లోకేష్, 47వ డివిజన్ టిడిపి కార్యదర్శి మురుగుపూడి కోటేశ్వరరావు, 47వ డివిజన్ టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు పొట్నూరి శివ , చిట్టినగర్ మండల అధ్యక్షులు బిజెపి మండల అధ్యక్షుడు యాలకుల అనిల్, సుజన మిత్ర లు పాల్గొన్నారు..

## 20 న నిరసన ధర్నా జయప్రదం చేయండి..



**కోడూరు, ఏప్రిల్ 17 (వార్తా ప్రభ) :** ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 20న విజయవాడ ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోడూరు మండల కార్యదర్శి పోలాబత్తిన మోహన్ రావు కోరారు. ఉల్లిపాలెం, వేణుగోపాలపురం గ్రామాలలో ఉపాధి కార్మికులతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టంలో మార్పులు వల్ల రాష్ట్రా ప్రభుత్వంపై పడే ఆర్థిక బారాలను గూర్చి వివరించారు. ఉపాధి కార్మికుల హాజరు ఐరిస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.

## పంతులమ్మ సందేశం



చాటాలి మంచితనము
బ్రతుకులో గొప్పతనము
అందరితో నవ్వుతూ
పొందాలి సంతోషము
పోవాలి అల్పగుణము
రావాలి శ్రేష్టగుణము
కలసిమెలసి జీవిస్తూ
వేయాలి ప్రగతి పథము
వీడాలి అలసత్వము
తరమాలి సోమరితనము
చురుకుదనము చూపుతూ
మెలుకువలు పాటిస్తూ
మానాలి దానవత్వము
నింపాలి మానవత్వము
మనుషులంతా ఒక్కటని
చేయాలి సమన్యాయము

-బాలబంధు గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# నగరాభివృద్ధిపై చిత్తశుద్ధి లేని ప్రజాప్రతినిధులు సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు ఆగ్రహం.




**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 29వ డివిజన్ నేతాజీ రోడ్, మధురానగర్‌లోని చంద్ర రాజేశ్వరరావు గ్రంథాలయంలో గోగా కృష్ణకుమారి అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు లంకా గోవిందరాజులు మాట్లాడుతూ, విజయవాడలోని మూడు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను ఎంపీని ప్రజలు ఎంతో నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపిస్తే, నేడు నగర ప్రజల ఆకాంక్షలను వారు తుంగలో తొక్కుతున్నారు అని విమర్శించారు. ఇప్పుడున్న ?విజయవాడను 'గ్రేటర్ విజయవాడ'గా మారుస్తామని పాలకులు దశాబ్దాలుగా ప్రకటనలకే పరిమితమయ్యారు. దీనికి అధికారికంగా చట్టబద్ధత కల్పించడంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రశ్నించారు. గ్రేటర్ హోదా లేకపోవడం వల్ల కేంద్రం నుండి వచ్చే భారీ నిధులను నగరం కోల్పోతోందని, తక్షణమే చట్టబద్ధత కల్పించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.?అమరావతి అభివృద్ధిని మేము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం. అయితే, రాజధాని ప్రాంతానికి వేల కోట్లు కేటాయిస్తూ, దానికి ప్రధాన కేంద్రమైన విజయవాడను విస్మరించడం ఎంతవరకు సమంజసం? కేంద్రం ఇచ్చే నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించి, విజయవాడకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యేలు అసెంబ్లీలో నగర నిధుల కోసం ఎందుకు గొంతు ఎత్తడం లేదని నిలదీశారు.?2024లో బుడమేరు వరదలు నగర ప్రజలను నిలువునా ముంచాయి. మళ్లీ వర్షాకాలం సమీపిస్తున్నా, ముంపు నివారణకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదని హెచ్చరించారు. 29వ డివిజన్ కార్యదర్శి యాదల శివ మాట్లాడుతూ, నగరంలోని అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా తయారయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. విజయవాడ నగరం తన ప్రాశస్త్యాన్ని కోల్పోకముందే ప్రభుత్వం కళ్ళు తెరవాలని, తక్షణమే అభివృద్ధి నిధులు విడుదల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తోంది. లేనిపక్షంలో ప్రజాప్రతినిధుల ఇళ్లను ముట్టడించి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లంకా గోవిందరాజులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ డివిజన్ సహాయ కార్యదర్శులు ఎస్.కె. సుభాని, గోగా నవీన్, కమిటీ సభ్యులు ఎస్.కె. షాదిక్, నివగాని కుమార్, ఒంగోలు రాజు, యారాబటి జగదీష్, పి. శ్రీనివాసరావు, సగ్గుర్తి రామకృష్ణ, మణెమ్మ, భారతి, లక్ష్మి, సుంకర దుర్గ, సింహాచలం మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ విద్యా సంస్థల ప్రభంజనం

### రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయకేతనం



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ 2026 ఫలితాల్లో విజయవాడలోని ప్రతిభ విద్యా సంస్థల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులతో ఘనవిజయం సాధించారు. ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకుని అశోక్ నగర్ - కానూరు క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.?ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ జంపాన సుధాకర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన తమ విద్యార్థుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి విభాగంలో దాసరి వైభవ్ 490/500 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా స్టేట్ 4 వ ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు.ఎ. పవన్ హరి సాయి (485), కె. నాగ శ్రీ వైష్ణవి (483), టి. హారిక (482), వి.సి.ఎస్ అచ్యుత్ రెడ్డి (480) అత్యుత్తమ మార్కులు సాధించారని తెలిపారు. అలాగే ఎం.పి.సి విభాగంలో ఎం. హాసిని శ్రీరూప 463/470 మార్కులతో సత్తా చాటగా, జి.ఎస్.ఎస్ లక్ష్మి ప్రసన్న (462), ఆర్. సత్య (456) కూడా అద్భుత ఫలితాలు సాధించినట్లు వివరించారు.?ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కూడా ప్రతిభ విద్యార్థులు తమ ఆధిపత్యాన్ని చాటారు. హెచ్.ఈ.సి విభాగంలో ఎ. సుహాసిని 978/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి రెండో ర్యాంకు సాధించి సంస్థ కీర్తిని దశదిశలా వ్యాపింపజేసింది. అదేవిధంగా కె. భవాని 972/1000 మార్కులతో విశేష ప్రతిభ కనబరిచినట్లు యాజమాన్యం పేర్కొంది. ఈ ఘన విజయం వెనుక విద్యార్థుల కఠోర శ్రమతో పాటు, అధ్యాపక బృందం అందించిన ప్రణాళికాబద్ధమైన శిక్షణ, తల్లిదండ్రుల సహకారం మరువలేనివని చైర్మన్ కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడమే కాకుండా, యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో కూడా విజేతలుగా నిలిచి సంస్థకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏ.ఓ శ్రీ నీలా సురేష్, ఇన్ చార్జీలు సుజాత, దామోదర్, జంపాన మధుబాబు, ప్రసాద్ రావు, ఇతర అధ్యాపక బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలో పెరుగుతున్న దోమల సమస్యను నియంత్రించేందుకు ప్రతి ఇంట్లో ఫ్రైడేను, డ్రై డే గా పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం కోళ్ల ఫారం రోడ్డు, భవానిపురం లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి ఆ ప్రాంతంలో గల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బయాలజిస్ట్ వి. కామేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో దోమల సమస్యలను నియంత్రించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ విస్తృతమైన చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగా నగరంలో ఉన్న కాలువల్లో పూడికలు తొలగించి నీటి ప్రవాహం ఎక్కడ ఆగకుండా చూసుకుంటున్నారని, ట్రాక్టర్ మెషిన్ తో బోట్ల సహాయంతో సిబ్బంది కాలువల్లో పర్యటించి గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగిస్తున్నారని, సిబ్బంది వెళ్లలేని చోట డ్రోన్ ని పంపించి ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేసి దోమల లార్వా ఉత్పన్నమవుకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మరోవైపు నగర పరిధిలో ఫాగింగ్, స్ప్రేయింగ్, మరి కొన్నిచోట్ల దోమల లార్వాని తినే గంబోజియా చాపలను విడుదల చేస్తూ నగరంలో దోమల నియంత్రణకు విస్తృతమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఒకవైపు విజయవాడ నగరపాలక సంస్థ చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రతి ఇంట్లో దోమలు ఉత్పన్నం అవ్వకుండా డ్రైడే పాటించాలని అది ప్రతి శుక్రవారం పాటిస్తే ప్రతి ఇంట్లో దోమల సమస్యలు ఉండవని అన్నారు. ప్రతి శుక్రవారం తమ ఇంట్లో మరియు ఇంటి చుట్టు పరిసరాలలో ఎక్కడ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ముఖ్యంగా తొట్లు, వాడుక లేని బకెట్లు, మగ్గులు, డ్రమ్ములు, పూల కుండీలు, అలా ఏ వస్తువు అయినా వాడుకంలో లేనివి అందులో నీటి నిల్వ ఉండే అవకాశం ఉన్నవి, ప్రతి శుక్రవారం వాటిని గమనించి ఆ నిల్వ ఉన్న నీరుని పారవేస్తే ఇంట్లో దోమల సమస్య తగ్గుతుందని అన్నారు. అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలకు వారి ఇంటి వద్దకు వెళ్లి నీటి నిల్వలు ఎక్కువగా ఉండే అవకాశం ఎక్కడ ఉన్నాయని చూపించి, వాటిని పారేస్తే అందులో లార్వా చచ్చిపోతుందని వారికి అవగాహన కల్పించి ప్రతి శుక్రవారం దీన్ని పాటిస్తే దోమలను శాశ్వతంగా నియంత్రించవచ్చని వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ తో పాటు సానిటరీ ఇన్స్పెక్టర్లు మరియు మలేరియా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకం రెండవ రోజు

### గోవాడ లో కోటి కుంకుమార్చన సామూహిక లలితా సహస్రనామ పారాయణము:





**చెరుకుపల్లి మండలం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పవిత్రచైత్ర మాస అమావాస్య శుక్రవారం పురస్కరించుకొని శ్రీ పార్వతీ సమేత బాలకేటేశ్వర స్వామి దేవాలయం గోవాడ మహా కుంభాభిషేకంలో భాగంగా శుక్రవారం కోటి కుంకుమార్చన సామూహిక లలితా సహస్రనామ పారాయణము , ఆలయ అర్చకులు చావలి శ్రీధర్ శర్మ స్వామివారికి అభిషేకాలు పార్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజ పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా శ్రీమతి వేదాంతం సునీత మాట్లాడుతూ చైత్ర మాస అమావాస్య రోజున ఇంతమంది వేద పండితులతో వందల మంది మహిళా తల్లులతో అమ్మవారి స్తోత్రాలతో కోటి కుంకుమార్చన లలితా సహస్రనామ పారాయణము చేయడం వలన లోక శాంతి సకల శుభాలు కలుగుతాయి అన్నారు అమ్మ దయ ఆ జగన్మాత పరాశక్తి పరమేశ్వరి యొక్క నామాలను సహస్రనామాలు గా ఇంతమంది మహిళలు ఈ క్షేత్రంలో పారాయణ చేయడం మనకు శక్తి లభిస్తుందన్నారు. గోవాడ దేవస్థానం ఆలయ చైర్మన్ పావులూరి రమేష్, ఆలయ కార్యనిర్వహణాధికారి మంతెన విటల్ శ్రీనివాస్ వర్మ, జిల్లా సంస్కృతి ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, జంజనం హేమ శంకరరావు, తమ్మన సాంబశివరావు చింతల మురళీకృష్ణ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్త సమాజాల వారు, ద్రాస సాహిత్య ప్రాజెక్టు హరే శ్రీనివాస భజన సంఘాల వారు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టారీత్యా చర్యలు



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ కార్పొరేషన్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని 8వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గోలీ లెనిన్ బాబు అన్నారు. సర్కిల్-3 పరిధిలోని శానిటరీ ఇన్స్పెక్టర్లు నమోదు చేసిన కేసులు పై శుక్రవారం సర్కిల్-3 కార్యాలయం, పటమట లో ఏర్పాటుచేసిన మొబైల్ కోర్టులో విచారణ జరిపారు. న్యాయమూర్తి గోలీ లెనిన్ బాబు మాట్లాడుతూ రోడ్లపై చెత్త వేసినా, మురుగు ప్రవాహానికి అడ్డుపెట్టిన, రోడ్డుపైన పెంపుడు జంతువులు ఉంచిన, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై మొబైల్ కోర్టు చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లగించిన 15 మందిపై విచారణ జరిపి రూ. 3,150/- జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏ ఎం ఓ హెచ్ 3 డాక్టర్ గోపాల్ నాయక్, శానిటరీ సూపర్వైజర్స్ రమేష్ బాబు, బాలాజీ శ్రీనివాస మూర్తి , శానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన వియంసి ఫైర్ ఆఫీసర్స్





**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఫైర్ సేఫ్టీ వీక్ లో భాగంగా శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ కాలనీలో రవీంద్ర భారతి నెక్స్ట్ జెన్ పాఠశాల లో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలను ఎలా నిరోధించాలి అనే అంశం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి, అగ్ని ప్రమాదం సంభవిస్తే రూమ్లో పొగ మొత్తం ఉన్నప్పుడు నేల మీద పాకుతూ ఎలా బయటికి రావాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ యఫ్ ఓ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, ఆటోనగర్ ఫైర్ ఆఫీసర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

### కొత్తపేట ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టి. శ్రీనివాసరావు





**విజయవాడ పశ్చిమ, ఏప్రిల్ 17, (వార్తా ప్రభ ప్రతినిధి)** విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి ఉండటం అవసరమని కొత్తపేట ఫైర్ స్టేషన్ ఆఫీసర్ టి. శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం కొత్తపేట అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ సర్వీస్ వారోత్సవాలను నాలుగవ రోజు పురస్కరించుకుని పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధరపురం లేబర్ కాలనీలోని జి ఎస్ ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీ టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిమాపక పరికరాల వినియోగంపై అవగాహన కల్పించారు. గ్యాస్ లీకేజీలు, షార్ట్ సర్క్యూట్ వంటి కారణాల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండి, తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలుర, బాలికల పాఠశాల లో "బడి పిలుస్తుంది" కార్యక్రమం.



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17( వార్త ప్రభ,)** పెనుగంచిప్రోలు లో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాకాని వెంక ట రత్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు మరియు స్వామి పుల్లయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని ఆరో తరగతిలో చేరిన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం వారు అందిస్తున్న సౌకర్యాలను మండల విద్యాశాఖ అధికారి డి రవీందర్ నాయక్ వివరించారు. అనంతరం బాలికల హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం తిని సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జలజ, నక్క బాబురావు,ఉపాధ్యాయులు వేగినేటి రమణ,మరియు సి ఆర్ పి. జోనలగడ్డ చిన్న గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు...

# 142 కోట్లకు పెరిగిన జనాభా

గడిచిన ఐదున్నర దశాబ్దాల కాలంలో భారత జనాభా భారీగా పెరిగింది. 1971లో 54 కోట్ల జనాభా ఉంటే 2026నాటికి ఈ సంఖ్య 142 కోట్లకు పెరిగిందని అంచనా. అంటే 55ఏళ్ల కాలంలో జనాభా 163 శాతం పెరిగింది. కానీ లోక్‌సభ సీట్ల సంఖ్య మాత్రం చాలా వరకు అలాగే ఉంది. 1977 నుంచి ఇప్పటివరకు ఒక్క సీటు మాత్రమే పెరిగింది. 1987లో గోవా, డయ్యూ డామన్ విడిపోయిన తర్వాత ఈ సీటు పెరిగింది. అలా మొత్తం సీట్ల సంఖ్య ప్రస్తుతమున్న 543కి చేరింది. లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం ఇప్పుడు ఒక బిల్లును ప్రతిపాదించింది, దీనిపై పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో చర్చ జరగనుంది. రాజ్యాంగం ప్రకారం, ప్రస్తుతం సీట్ల పరిమితి 550 సీట్లు కాగా, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు ఈ పరిమితిని 850కి పెంచాలని ప్రతిపాదిస్తోంది.మహిళలకు మూడో వంతు సీట్ల రిజర్వేషన్‌ను అమలులోకి తీసుకురావాలని కూడా ఇది కోరుతోంది. 2023 సెప్టెంబర్‌లో ఆమోదించిన నారీ శక్తి వందన్ అధినియం లేదా మహిళా రిజర్వేషన్ చట్టం, లోక్‌సభ, శాసనసభలలో మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తుంది. మొత్తం 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి ప్రస్తుతం 543 స్థానాలున్నాయి. ప్రభుత్వం ఇప్పుడు లోక్‌సభ సభ్యుల సంఖ్యను 850కి పెంచాలని యోచిస్తోంది. వీటిలో 815 సీట్లు రాష్ట్రాలకు, 35 సీట్లు కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయిస్తారు. ఈ మొత్తం సీట్లలో మూడో వంతు మహిళలకు కేటాయిస్తారు.ప్రతిపాదిస్తున్న మరో బిల్లు, 'నియోజకవర్గాల పునర్విభజన బిల్లు 2026',



ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తుంది. ఈ కమిషన్‌కు రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లను కేటాయించడం, సరిహద్దులను తిరిగి నిర్ణయించడం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మహిళలకు సీట్లను రిజర్వ్ చేసే బాధ్యత ఉంటుంది. సీట్ల కేటాయింపు ఫార్ములాపై ఈ బిల్లులలో స్పష్టత లేనప్పటికీ, రెండు అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభ విస్తరణలో రాష్ట్రాలు తమ ప్రస్తుత వాటా శాతాన్ని అలాగే కొనసాగించడం. జనాభా గణాంకాలను ఉపయోగించి దానికి అనుగుణంగా సీట్లను పెంచడం. కమిషన్ తాజా ప్రచురిత జనాభా లెక్కల గణాంకాలను ఉపయోగించాలని బిల్లు పేర్కొంటోంది. దీని ప్రకారం 2011 గణాంకాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఉత్తరప్రదేశ్‌కు ప్రస్తుతం 80 సీట్లు ఉన్నాయి. ఇది లోక్‌సభలోని 543 సీట్లలో 14.7 శాతం వాటా. 850 మంది సభ్యుల లోక్‌సభలో ప్రస్తుత వాటానే కొనసాగిస్తే, యూపీకి 124 సీట్లు వస్తాయి. ఒకవేళ 2011 జనాభా లెక్కల ప్రకారం సీట్లు కేటాయిస్తే ఆ రాష్ట్ర సీట్ల సంఖ్య 138కి పెరుగుతుంది. అదేవిధంగా, ప్రస్తుతం లోక్‌సభలో 20 సీట్లున్న కేరళకు, ప్రస్తుత వాటానే కొనసాగిస్తే ఆ సంఖ్య 31కి పెరుగుతుంది. కానీ, 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకుంటే 23 సీట్ల వరకే పెరుగుతాయి.

**850 సీట్లను రాష్ట్రాల మధ్య ఎలా పంచుతారు?**

850 మంది సభ్యుల లోక్‌సభలో రాష్ట్రాల ప్రస్తుత వాటా శాతాన్ని అలాగే కొనసాగిస్తే, వివిధ రాష్ట్రాలకు కేటాయించే సీట్ల అంచనాను కింద ఉన్న మ్యాప్ చూపుతుంది. బాక్స్ పరిమాణం పెరిగేకొద్దీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుంది.ఒకవేళ 2011 గణాంకాలను ఉపయోగిస్తే, ఐదు దక్షిణ రాష్ట్రాల మొత్తం సీట్ల సంఖ్య 173కి పెరుగుతుంది, అంటే 44 సీట్లు అదనంగా వస్తాయి. అదే సమయంలో అధిక జనాభా వృద్ధి ఉన్న నాలుగు రాష్ట్రాల సీట్ల సంఖ్య 307కు పెరుగుతుంది. ఇది 133 సీట్ల పెరుగుదల. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ మాట్లాడుతూ "కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టాలనుకుంటున్న డీలిమిటేషన్ సవరణ బిల్లు, తమిళనాడు, దక్షిణ రాష్ట్రాలపై మోపే అతిపెద్ద చారిత్రక అన్యాయం" అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రికి రాసిన బహిరంగ లేఖలో జాతీయ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తున్నప్పటికీ పార్లమెంటులో దక్షిణ రాష్ట్రాల గొంతుక క్షీణిస్తుందని, అదే సమయంలో ఉత్తర-మధ్య భారతదేశంలోని అధిక జనాభా వృద్ధి ఉన్న రాష్ట్రాలు అసమానంగా లాభపడతాయని పేర్కొన్నారు. ఆర్థిక సహకారంలో రాష్ట్రాల పనితీరును పరిగణనలోకి తీసుకునేలా సీట్ల కేటాయింపు కోసం రేవంత్ రెడ్డి ఒక ప్రత్యామ్నాయ సూత్రాన్ని కూడా ప్రతిపాదించారు. లోక్‌సభ సీట్లను ఎందుకు తిరిగి సర్దుబాటుచేయాలి?గత అర్ధ శతాబ్ది కాలంలో భారత జనాభా 2.5 రెట్లు పెరిగినప్పటికీ, ఈ వృద్ధి అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేదు. రాజస్థాన్, బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో 1971 నుంచి 2027 మధ్య జనాభా దాదాపు 190 శాతం నుంచి 220 శాతం వరకు పెరుగుతుందని అంచనా. 2027 జనాభా అంచనాలు పాపులేషన్ ప్రొజెక్షన్స్ అనే టెక్నికల్ గ్రూప్ రిపోర్ట్ నుంచి తీసుకున్నారు. దీనికి భిన్నంగా కేరళలో కేవలం 70 శాతం, తమిళనాడులో 88 శాతం జనాభా పెరుగుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 113 శాతం, కర్ణాటకలో 137 శాతం పెరుగుతుందని అంచనా. దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో భారత సగటుతో పోలిస్తే కొన్నేళ్లుగా జనాభా పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంది. జనాభా పెరుగుదలలో ఈ అసమానత వల్ల ఒక ఎంపీ ప్రాతినిధ్యం వహించే ప్రజల సంఖ్యలో తేడా కనిపిస్తుంది.రాజస్థాన్‌లో ఒక ఎంపీ సగటున 33 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఇది ఖతార్ జనాభా కన్నా ఎక్కువ. దీనికి భిన్నంగా కేరళలో ఓ ఎంపీ ఇందులో దాదాపు సగం జనాభాకు మాత్రమే లేదా 18 లక్షల మందికి ప్రాతినిధ్యం వహిస్తారు.



-ఇస్కా రాజేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్
93973 99298

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షం వ్యక్తం చేసిన వైసిపి మహిళా విభాగం నాయకులు.



**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిది**కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టడం హర్షదాయకమని వైఎస్ఆర్సిపి మహిళా విభాగం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మచిలీపట్నంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మహిళల రాజకీయ సాధికారతకు ఈ బిల్లు ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. దేశ రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యం కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నిర్ణయం అభినందనీయమని తెలిపారు. అలానే ఆంధ్రప్రదేశ్ లో గత ప్రభుత్వం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తు చేశారు. మహిళలు రాజకీయ ఆర్థిక స్వావలంబనకు ఇది ఎంతకాల దోహదం చేసిందన్నారు. ఎమ్మెల్యే, జడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి మహిళలకు ప్రాధాన్యత కల్పించడం ఎంతోమంది రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడిందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా మహిళలకు మరింత రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలు లభించి, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే, ఈ బిల్లును త్వరితగతిన అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు శీలం భారతి, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు మహిళా కార్యకర్తలు కూడా హాజరై, బిల్లుకు తమ మద్దతును ప్రకటించారు.

## భీమా సొమ్మును నామిని కి అందించిన పోస్టల్ సూపర్డెంట్ శ్రీనివాస రావు..



**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం డివిజన్ పరిధిలో బందరు మండలం సిరివెళ్లపాలెం గ్రామానికి చెందిన బత్తిన బాబురావు తపాలా బీమా పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆయన మరణించడంతో ఆ బీమా డెత్ క్లైమ్ మొత్తాన్ని నామిని అయిన తన భార్యకు శుక్రవారం హెడ్ పోస్టల్ కార్యాలయంలో సూపర్డెంట్ శ్రీనివాసరావు చెక్కు రూపంలో ఆమెకు అందించారు.ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు జీవిత బీమా పాలసీని తీసుకొని తమ జీవితాలను భద్రపరుచుకోవాలని అన్నారు. జీవిత బీమా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కుటుంబ పెద్ద లేకపోయినా జీవిత బీమా సొమ్ము ఆ కుటుంబ అవసరాలకు అక్కరకొస్తుందన్నారు. తపాలా బీమా సంస్థ లో భీమా జీవితానికి భరోసానిస్తుందన్నారు. తపాలా కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలు బీమా పాలసీ లను వినియోగదారులకు వివరించారు. అదేవిధంగా మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామం కు చెందిన అద్దేపల్లి కోటేశ్వరరావు మరణానంతరం డెత్ క్లైమ్ భీమ సొమ్మును ఆయన భార్య అర్జున కుమారికి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరోలులో జనగణనపై శిక్షణా శిబిరం



**గిద్దలూరు, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన కార్యక్రమంలో భాగంగా కొమరోలు ఎంపీడీవో కార్యాలయంలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని చార్జ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ప్రారంభించారు . ఫీల్డ్ ట్రైనర్లు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య, ఎ.విశ్వరూపాచారి సర్వే నిర్వహణపై అవగాహన కల్పిస్తూ ప్రతి గృహాన్ని సందర్శించి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ మండలంలో మొత్తం 83 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

## ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డుల దౌర్జన్యం... రోగుల ఆవేదన..

**మచిలీపట్నం ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలు సిబ్బంది నిర్లక్ష్యంతో పాటు సెక్యూరిటీ గార్డుల దురుసు ప్రవర్తనను కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. తాజాగా మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన ఘటన స్థానికంగా ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది. మచిలీపట్నం మాచవరం ప్రాంతానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ తన కుమారుడు తీవ్ర జ్వరంతో బాధపడుతుండటంతో శుక్రవారం భార్యతో కలిసి ఆసుపత్రికి తీసుకువచ్చాడు. ఆసుపత్రి ప్రాంగణంలోని పార్కింగ్ ప్రదేశంలో ఆటోను నిలిపి, బాలుడికి చికిత్స చేయించేందుకు వెళ్లాడు. వైద్యం అనంతరం తిరిగి వచ్చిన సమయంలో అక్కడ విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు అతనిపై తీవ్రంగా మండిపడ్డాడు.పిల్లవాడి అనారోగ్యం కారణంగా అత్యవసరంగా వెళ్లాల్సి వచ్చిందని ఆటో డ్రైవర్ ఎంత మొరపెట్టుకున్నా వినకుండా, కొంతమంది సెక్యూరిటీ గార్డులు అతనిని భార్య సమక్షంలోనే దుర్భాషలాడుతూ, దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితుడు వాపోయాడు. ఈ ఘటనతో అక్కడున్న ఇతర రోగులు, వారి బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులపై సెక్యూరిటీ గార్డులు తరచుగా ఇదే విధంగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దురుసుగా మాట్లాడటం, బెదిరించడం వంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ, ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక బాధితులు మౌనంగా ఉండిపోతున్నారని అంటున్నారు.ఆర్థిక స్తోమత



లేక ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడుతున్న పేద ప్రజలతో ఇలాంటి అమానుష ప్రవర్తన అసహనానికి గురిచేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి నిర్వాహకులు వెంటనే స్పందించి, సెక్యూరిటీ సిబ్బంది ప్రవర్తనపై విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ పెంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కోరుతున్నారు.

## ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల పనిభారం తగ్గించాలి.

**విజయవాడ, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెరగాలంటే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గడానికి ప్రధాన కారణాలు పరిష్కరించకుండా కేవలం ప్రవేశాల పెంపుపై దృష్టి సారించడం వల్ల పెద్ద మార్పు రాదని వారు పేర్కొన్నారు. క్షేత్రస్థాయి ఇబ్బందులను పరిష్కరిస్తేనే విద్యార్థుల చేరికలు గణనీయంగా పెరుగుతాయని అన్నారు.G.O. నెం.117 వల్ల ఉపాధ్యాయులపై పనిభారం విపరీతంగా పెరిగిందని, దీనికి ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన +.వా.21లో కూడా మార్పు కనిపించలేదని విమర్శించారు. వారానికి గరిష్టంగా 30 పీరియడ్లు మాత్రమే ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యాహక్కు చట్టం ప్రకారం ఒక్కో సెక్షన్‌లో గరిష్టంగా 40 మంది విద్యార్థులు మాత్రమే ఉండాలని, కానీ ప్రస్తుతం 50 మందికి పైగా ఉన్నా కూడా కొత్త సెక్షన్‌లు ఇవ్వడం లేదని తెలిపారు. దీని వల్ల ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం కష్టమవుతోందన్నారు.ప్రాథమికోన్నత పాఠశాలల్లో కేవలం 3 స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే ఉండటం వల్ల విద్యార్థులు చేరడానికి ఆసక్తి చూపడం లేదని, కనీసం 6 మంది సబ్జెక్ట్ టీచర్లను నియమించాలని కోరారు.బాలికల నమోదు పెంచేందుకు ఏర్పాటు చేసిన గర్ల్స్ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో మొత్తం 1752 పోస్టుల్లో దాదాపు 1000 ఖాళీలు ఉన్నాయని, వీటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. అలాగే 210 కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ పాఠశాలలకు తగిన స్టాఫ్ లేకపోవడం వల్ల అడ్మిషన్లు తగ్గుతున్నాయని తెలిపారు.కొన్ని పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లే అదనపు బాధ్యతలతో బోధన నిర్వహించాల్సి వస్తోందని, దీని వల్ల విద్యార్థుల విద్యపై ప్రభావం పడుతోందన్నారు. వెంటనే 292 గర్ల్స్ హై స్కూల్ ప్లస్ మరియు 210 కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులను పదోన్నతులు లేదా డిప్లాయ్మెంట్ ద్వారా నియమించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల చిరకాల డిమాండ్ అయిన కామన్ సర్వీస్ రూల్స్ దాదాపు 30 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, దీనికి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెరుగుతాయని వారు స్పష్టం చేశారు.

## లోకేష్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం పట్ల ఏం.ఎల్. ఏ. యార్లగడ్డ హర్షం

**గన్నవరం, ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను గన్నవరం ఎమ్మెల్యే మరియు ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని లోకేష్ నివాసానికి వెళ్లిన ఆయన, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపిందని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని మరింత శక్తివంతమైన రాజకీయ పక్షంగా తీర్చిదిద్దడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు టీడీపీ ద్వారా 1289 మంది ఎమ్మెల్యేలు, 149 మంది లోక్‌సభ సభ్యులు దేశానికి ప్రాతినిధ్యం వహించారని, 9 మంది కేంద్ర మంత్రులు, వందల సంఖ్యలో రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ మరియు శాసనమండలి సభ్యులను అలానే అనేక మంది ప్రజా నాయకులను దేశానికి అందించిన విశిష్ట గౌరవం తెలుగుదేశం పార్టీదే అని అన్నారు. దేశ ప్రధానుల, రాష్ట్రపతి ఎంపికలోనూ, అలాగే లోక్‌సభ స్పీకర్, గవర్నర్ పదవుల భర్తీలోనూ టిడిపి కీలక పాత్ర పోషించిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు గారి మహత్తర దూరదృష్టితో 44 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఈ ఉద్యమాన్ని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు తన క్రమశిక్షణ, విజన్‌తో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లారని యార్లగడ్డ తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్‌ను 10 రెట్లు పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదేనని ఆయన గుర్తు చేశారు. అంకితభావంతో శ్రమించే కార్యకర్తలే టిడిపికి అసలైన బలమని, అలాంటి గొప్ప వారసత్వం మరియు విలువలున్న పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేష్ బాధ్యతలు



స్వీకరించడం ఒక గౌరవప్రదమైన మైలురాయి అని ఆయన అభివర్ణించారు. లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరిన్ని కొత్త శిఖరాలను అధిరోహించాలని యార్లగడ్డ వెంకట్రావు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు తరగతి గదులు కొరత

### ఎన్.వీ కండ్రిక లో మనబడి- జ్ఞానబాట కార్యక్రమం

### విద్యార్థులకు తరగతి గదులు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు విన్నపం




**చేజర్ల ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** విద్యా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎన్.వి కండ్రిక జడ్పీ ఉన్నత పాఠశాలలో గ్రామ సభను నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి జి.సుధీర్ బాబు మాట్లాడుతూ గ్రామంలో ఉండే బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలలో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని వారు విద్యార్థులకు మంచి గుణాత్మక విద్యను అందిస్తారని అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ మధ్యాహ్న భోజనం ప్రతి విద్యార్థికి తల్లికి వందనం వంటి వివిధ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని పిల్లలు మంచి పౌరులుగా ఎదిగేందుకు సహకరించాలని కోరారు.తదుపరి పాఠశాల మీద తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం యన్ వి కండ్రిక పాఠశాలలో ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని కానీ విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు లేవని దూర ప్రాంతాల నుండి వచ్చే పిల్లలకు వాహన సౌకర్యం ఏర్పాటు చేయించాలని తల్లి దండ్రులు విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఐ ఈ కోఆర్డినేటర్ ప్రసాద్ అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఉర్దూ) కరీంఖాన్ గపాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మోడల్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనగణన 2027 శిక్షణ కార్యక్రమం పరిశీలన

### జిల్లా స్టాటిస్టికల్ అధికారి మాస్టర్ ట్రైనర్ శ్యామ్ కుమార్




**చేజర్ల ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** జనాభా గణన 2027 లో భాగంగా చేజర్ల మండలంలో తహాశీల్దారు ఆర్.మస్తానయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న సూపర్వైజర్లు మరియు ఎన్యూమరేటర్ల మొదటి విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా స్టాటిస్టికల్ అధికారి మరియు మాస్టర్ ట్రైనర్ ఎస్.వి శ్యామ్ కుమార్ శుక్రవారం శిక్షణ కార్యక్రమం ను పరిశీలించి వారి పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు.మండల రెవెన్యూ అధికారులను మరియు ఫీల్డ్ ట్రైనర్ లను అభినందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల ఛార్జ్ ఆఫీసర్ తహాశీల్దారు ఆర్.మస్తానయ్య మండల ఏఎస్ఓ ఎస్.భక్త వత్సలం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే.సతీష్ మరియు ఫీల్డ్ ట్రైనర్స్ ఎ.రమేష్ బాబు పి.చిట్టి బాబు పాల్గొనడం జరిగింది.

## ప్రాణం పోసిన ఖాకీ.... 4 గంటల ఉత్కంఠకు తెర..

### తప్పిపోయిన బాలుడిని చేరదీసిన ఎస్సై అర్జున్



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17( వార్తప్రభ )** పోలీసు అంటే కేవలం లాఠీ పట్టడమే కాదు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే ఆపద్బాంధవుడు అన్ని నిరూపించిన పెనుగంచిప్రోలు ఎస్ ఐ అర్జున్. పెనుగంచిప్రోలు మండలం లోని లింగగూడెం గ్రామానికి చెందిన శీలం తిరుపతిరావు,మహాలక్ష్మి దంపతుల కుమారుడు శీలం నవీన్ బాబు, తల్లిదండ్రుల కళ్లు గప్పి ఆడుకుంటూ బయటకు ఆరు ఏళ్ల చిన్నారి వెళ్ళాడు. దారి తప్పి ఎక్కడికో వెళ్ళిపోయాడు. కొడుకు కనిపించక కన్నవారు కన్నీరుమున్నీరవుతుంటే, స్థానిక ఎస్సై అర్జున్ దేవుడిలా వచ్చి ఆ బాలుడిని క్షేమంగా అప్పగించారు.

శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆరు సంవత్సరాల నవీన్ బాబు ఆడుకుంటూ ఇంటి నుండి బయటకు వచ్చి దారి తప్పిపోయాడు. చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎస్సై అర్జున్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగారు. సీసీ కెమెరాలే 'కళ్లు'గా : దాదాపు 6 గంటల పాటు ఎస్సై తన బృందంతో కలిసి ప్రతి వీధిని జల్లెడ పట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను నిశితంగా పరిశీలించారు. బాబు ఏ వైపు వెళ్లాడో క్లూ సంపాదించి, ఎట్టకేలకు బాబును సురక్షితంగా గుర్తించారు.

**కుటుంబ సభ్యుల ఆనందం:**సురక్షితంగా ఉన్న బాబును ఎస్సై అర్జున్ తన చేతులారా తల్లిదండ్రులకు అప్పగించడంతో వారి ఆనందానికి అవధులు లేవు. మా బాబును మాకు అప్పగించిన ఎస్సై అర్జున్ కి జీవితాంతం రుణపడి ఉంటాం అని వారు కృతజ్ఞతలు తెలిపారు.లిలిఎస్సై పై ప్రశంసల జల్లు:: సమయస్ఫూర్తితో వ్యవహరించి, టెక్నాలజీ సాయంతో బాలుడి ప్రాణాలను కాపాడిన ఎస్సై అర్జున్ పై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పోలీసు అంటే కేవలం లాఠీ పట్టడమే కాదు.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకునే ఆపద్బాంధవుడు' అని ఆయన మరోసారి నిరూపించారు.

## డిజిటల్ విధానంలో జనాభా గణన స్వీయ నమోదు పై అవగాహన కల్పించాలి- ఎంపీపీ రామిశెట్టి



**ముదినేపల్లి ఏప్రిల్ 17 (వార్త ప్రభ)** కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న 2027 జనాభా గణన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే అవకాశాన్ని ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు కల్పించినట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు.జనాభా గణన కార్యక్రమం మొదటి రోజు ప్రజాప్రతినిధుల ఇళ్ల వద్దకు అధికారులు వెళ్లి మొబైల్ అనువర్తనం ద్వారా వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముదినేపల్లి మండలంలో 100 శాతం గణన పూర్తి చేయాలని ఆకాంక్షించారు.ఈ నెలాఖరు వరకు ప్రజలు స్వీయ గణనను మొబైల్ అనువర్తనం ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని, అందరూ దీనిపై అవగాహన పెంచుకుని తమ కుటుంబ వివరాలను నమోదు చేయాలని సూచించారు.జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో గృహాల జాబితా మరియు గణన చేపడతారని, రెండో దశలో జనాభా వివరాల సేకరణ జరుగుతుందని వివరించారు.ఈసారి తొలిసారిగా డిజిటల్ పద్ధతిలో గణన చేపడుతున్నామని, గణన సిబ్బంది తమ స్వంత స్మార్ట్ ఫోన్లలో ప్రత్యేక మొబైల్ అనువర్తనాలను ఉపయోగించి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నారని తెలిపారు. ప్రజలు స్వీయంగా నమోదు చేసిన సమాచారాన్ని గణన సిబ్బంది మరియు పర్యవేక్షకులు ధృవీకరిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వై. రామకృష్ణ, ఉప మండల అభివృద్ధి అధికారి భాస్కర్ రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగ సహాయ ఇంజనీర్ సాదిక్ పాషా, వ్యవసాయ అధికారి రమణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదూరుపల్లి లో పోషణ పక్వాడ కార్యక్రమం

**ప్లాస్టిక్ కవర్లలో పోషకాహార పదార్థాలు నిల్వ ఉంచకూడదు.**




**చేజర్ల ఏప్రిల్ 17 (వార్తాప్రభ)** ఆదురుపల్లి గ్రామం నందు 8వ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ ఎం.పద్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులకు పోషకాహారం లోపం గురించి పోషకాహారం లోపం వల్ల పిల్లలు మాల్న్యూట్రిషన్ కి గురి అయ్యి వయసుకు తగిన బరువు పెరగకుండా అనారోగ్యానికి గురి అవుతారని తెలిపారు. తల్లులు శ్రద్ధ వహించి పిల్లలకు పోషక విలువలు ఉండే ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు.ప్రతిరోజు ఆహారంలో పాలు గుడ్లు ఆకుకూరలు చిరుధాన్యాలు ఉండేటట్లు పిల్లలకు ఆహారం ఇవ్వాలని 3 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం తప్పనిసరిగా రోజుకి 100 గ్రాములు చొప్పున పిల్లలకు పెట్టినట్లయితే వయసుకు తగిన బరువు తప్పకుండా పెరుగుతారని పిల్లల యొక్క మెదడు బాగా అభివృద్ధి చెంది జ్ఞాపక శక్తి కలిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఆహార పదార్థాలు కుటుంబాలలో ప్లాస్టిక్ డబ్బాలు కానీ కవర్లలో కానీ నిల్వ ఉంచకుండా ఉండవలెనని బయట నుండి తెచ్చుకునే ఆహార పదార్థాలు కూడా ప్లాస్టిక్ కవర్లలో గాని డబ్బాలలో గాని తెచ్చుకోకూడదని తల్లులకు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా అంగన్వాడీ కేంద్రంలో విద్యను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.ప్రతి బిడ్డను సమయపాలన పాటిస్తూ అంగన్వాడీ కేంద్రంలో ఉండేలా తల్లులు శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎ. కృష్ణవేణి బి.లావణ్య టి.పాపమ్మ పాల్గొన్నారు.

## నిర్మాణ వ్యర్థాలతో సంపద సృష్టించేందుకు సి అండ్ డి ప్లాంట్

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలోని నిర్మాణ వ్యర్థాలతో సంపదను సృష్టించేందుకు సిఎన్డి ప్లాంట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల బిల్డర్లు అందరూ అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లోని సి అండ్ డి ప్లాంట్ కు నిర్మాణ వ్యర్థాలను పంపించాలని చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో నిర్మాణ వ్యర్థాలు ఎక్కడున్నా సరే వాటిని అజిత్ సింగ్ నగర్ లో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లోకి తరలించని తమ సిబ్బందిని ఆదేశించారు. అక్కడున్న సిఎన్డి ప్లాంట్ని ఉపయోగించి నిర్మాణ వ్యర్థాలతో పాదచర్ల కోసం వేసే పేపర్ బ్లాక్స్, సిమెంట్ ఇటుకలు తయారుచేసి విజయవాడ నగరపాలక సంస్థ చేసే అభివృద్ధి పనుల్లో ఉపయోగిస్తున్నందున, ప్రజలకు కావాలన్నా విజయవాడ నగరపాలక సంస్థ వారు నుండి పొందవచ్చని అన్నారు. పట్టణ ప్రణాళిక సిబ్బంది ఎప్పటికప్పుడు డ్రోన్ తో పర్యవేక్షిస్తూ నిర్మాణ వ్యర్థాలు ఎక్కడా లేకుండా నిర్ధారించుకోవాలని అన్నారు. బిల్డర్లు నిభందనలు ఉల్లంగిస్తే చట్ట రీత్యా చర్యలో భాగంగా పెనాల్టీ తప్పవని అన్నారు.

## నో హెల్మెట్ నో డ్రైవ్


**ద్విచక్ర వాహనదారులకు ఇబ్రహీంపట్నం సీఐ కౌన్సిలింగ్**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17(వార్తా ప్రభ ప్రతినిధి):**ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ సుబ్రహ్మణ్యం. శుక్రవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ పై అవగాహన కల్పించారు. కుటుంబాల భద్రత కోసం నో హెల్మెట్ నో డ్రైవ్ పాటించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజు, విజయ వర్మ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లోగుట్టు.... అందరికెరుకయ్యిందా!!

- రామగుండం ఐసీడీఎస్‌లో 'డిజిటల్' అవినీతి
- ఫోన్ పే, గూగుల్ పే వేదికగా అక్రమ వసూళ్లు
- సీడీపీఓపై ఫిర్యాదు....ప్రధాన అనుచరులే సూత్రధారులటా
- సీడీపీఓ కనుసన్నల్లోనే వ్యవహారం అంటా
- జిల్లా కలెక్టర్‌కు చేరిన పంచాయితీ...చర్యలకు డిమాండ్




**పెద్దపల్లి/ గోదావరిఖని: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**పెద్దపల్లి జిల్లా రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో వెలుగు చూసిన భారీ అవినీతి అక్రమాల పర్వం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మా రింది. ఇక్కడ సీడీపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న రౌతు అలేఖ్య పటేల్ అండదండలతో అంగన్‌వాడీ టీచర్ల నుంచి అక్రమంగా నిధులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సీడీపీఓకు అత్యంత సన్నిహితులుగా పేరున్న కుమారస్వామి, గొట్టే క్రాంతికుమార్ అనే వ్యక్తులు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ, వివిధ కారణాలతో టీచర్లపై ఒత్తిడి తెచ్చి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. మునుపటి పద్ధతులకు భిన్నంగా, పట్టుబడకుండా ఉండేందుకు వీరు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా తమ ఖాతాల్లోకి నగదు బదిలీ చేయించుకోవడం గమనార్హం. అయితే, బాధితులైన అంగన్‌వాడీ టీచర్లు ధైర్యం చేసి ఈ డిజిటల్ లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్ షాట్లను సాక్ష్యాలుగా బయటపెట్టడంతో ఈ దందా గుట్టు రట్టయింది. బాధితులు ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో పాటు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో శాఖాపరమైన విచారణకు రంగం సిద్ధమైంది. కింది స్థాయి సిబ్బంది




ఇంత సాహసంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటే దీని వెనుక ఖచ్చితంగా ఉన్నతాధికారుల హస్తం ఉండి తీరుతుందని, అసలు సీడీపీఓ అనుమతి లేకుండా ఈ వ్యవహారం సాధ్యమేనా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఆధారాలు చూస్తుంటే ఈ అక్రమ వసూళ్ల నెట్‌వర్క్ ఎంత లోతుగా విస్తరించిందో అర్థమవుతోంది. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని అధికారులు చెబుతున్నప్పటికీ, కాలయాపన చేయకుండా పారదర్శకమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని అంగన్‌వాడీ సంఘాలు, స్థానిక ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు. డిజిటల్ ఆధారాలు స్పష్టంగా ఉన్నందున నిందితులను గుర్తించడం సులభమని, తక్షణమే చర్యలు చేపట్టి వ్యవస్థలో జవాబుదారీతనాన్ని నెలకొల్పాలని అందరూ కోరుతున్నారు.

## చింతల్‌లో స్టార్ బజార్, జుడియో ప్రారంభం

**ముఖ్య అతిథిగా కె.యం.ప్రతాప్ హాజరు**





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని మాణిక్య నగర్, చింతల్ ప్రాంతంలో టాటా కంపెనీ వారి 'స్టార్ బజార్' మరియు 'జుడియో' షోరూమ్‌లు వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రతాప్ ఎస్టేట్స్ భవనంలో ఏర్పాటు చేసిన ఈ మాల్‌ను యాజమాన్యం ఆహ్వానం మేరకు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.యం.ప్రతాప్ మాట్లాడుతూ.. చింతల్, మాణిక్య నగర్ ప్రాంత ప్రజల కోసం స్టార్ బజార్, జుడియోను ఏర్పాటు చేసినందుకు 'టాటా అండ్ టెస్కో ఎంటర్ప్రైజె' యాజమాన్యాన్ని అభినందించారు. చుట్టుపక్కల కాలనీలు, బస్తీల ప్రజలకు నాణ్యమైన నిత్యవసర వస్తువులు అతి తక్కువ ధరలకే ఇక్కడ లభిస్తాయని పేర్కొన్నారు. స్థానికంగానే ఇటువంటి మాల్స్ అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గడమే కాకుండా సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో యువ నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.పి. విశాల్ గౌడ్, టాటా ట్రెంట్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ తుమ్మల సురేందర్, ప్రాజెక్ట్స్ మేనేజర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘం నాయకులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## కొండపల్లి బొమ్మల పండుగకు సర్వం సిద్ధం

**నేటి నుంచి మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు**
**మేడ తాళాలతో ఆహ్వానించిన కమిటీ సభ్యులు**





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బొమ్మల పండగకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రపంచ వారసత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం కొండపల్లి కోట దిగువున ఈ నెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు బొమ్మల పండగ నిర్వహిస్తోంది. రాచరికపు సంప్రదాయాలతో ముడిపడిన నాలుగు శతాబ్దాల కొయ్య బొమ్మలను నేటితరం ముందుంచేందుకు ప్రత్యేక స్టాల్స్ ద్వారా ప్రదర్శించనున్నారు. మూడు రోజులు సాయంత్రం వేళ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించేందుకు రూపకల్పన చేశారు. ఈ బొమ్మల పండగలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు శుక్రవారం సన్నాయి మేళాలతో బొమ్మల కాలనీలోని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి ఆహ్వానించారు. **కార్యక్రమాల వివరాలు** కొండపల్లి బొమ్మల పండుగ కళా సాంస్కృతిక సంబరంలో వివిధ పోటీలతో పాటు బొమ్మల దర్బార్, తోలుబొమ్మలాట, సంభాషణలు, కార్నివాల్ ఉంటాయి. ఈ నెల 18న ఉదయం 6 గంటలకు హెరిటేజ్ ట్రెక్కింగ్ ఫారెస్ట్ వాక్, చేతివృత్తుల మూలాలు, బొమ్మలు, 400 సంవత్సరాల చరిత్ర చర్చ, లైవ్ లో బొమ్మలు చెక్కే ప్రదర్శన, రంగోలి పోటీలు, గ్రామ వీధుల సుందరీకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనం, కీలు బొమ్మలు, తోలు బొమ్మల ప్రదర్శన, 19న కొండపల్లి కార్నివాల్, జానపద ప్రదర్శనలు, కళాకారుల ఊరేగింపు, 20న మార్కెటింగ్, వ్యాపార అవకాశాలపై చర్చ, పిల్లల ఫ్యాషన్ షో అండ్ పవర్ ఉమెన్ ఆఫ్ కొండపల్లి, పిండివంటల ప్రదర్శన, సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం బహుమతుల పంపిణీ చేస్తారు.

## భక్తులకు రుచికరమైన, శుచికరమైన అన్నప్రసాదం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**దేవాదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరిజవహర్ లాల్**



**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17:(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర దేవాదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరిజవహర్ లాల్ శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం అర్చక బృందం స్వాగతం పలికిన అనంతరం, వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ మరియు ఈవో శ్రీ వీకే శీనా నాయక్ కలిసి అమ్మవారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు.అమ్మవారి దర్శనం అనంతరం, హరిజవహర్ లాల్ దంపతులు దేవస్థాన అన్నప్రసాద వితరణ కేంద్రానికి చేరుకున్నారు. భక్తులతో కలిసి కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాదం యొక్క రుచి, నాణ్యత మరియు వడ్డన తీరుపై స్వయంగా భక్తులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. అన్న ప్రసాదం స్వీకరిస్తున్న వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు, పురుషుల పేరు వివరాలను డాక్టర్ హరిజవహర్ లాల్ అడిగి సంతృప్తి స్థాయి తెలుసుకున్నారు. అన్నప్రసాదశాల పరిశీలన అనంతరం, ఆలయ ఈవో మరియు చైర్మన్లకు హరిజవహర్ లాల్ పలు కీలక సూచనలు చేశారు. అన్నప్రసాద వితరణ జరిగే ప్రాంతంలో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని, వంటశాలలో నిరంతరం పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.? వంటల తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, తాజా కూరగాయలు మరియు నాణ్యమైన దినుసులను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు.వంటశాలలో పనిభారాన్ని తగ్గించి, నాణ్యతను పెంచేందుకు అత్యాధునిక పరికరాలను వినియోగించాలని సూచించారు.అన్న ప్రసాదం స్వీకరించే భక్తుల సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి రోజు పరిశీలన చేయాలని ఆదేశించారు.? రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు కడుపునిండా, తృప్తికరంగా భోజనం అందించడమే ప్రధాన ఉద్దేశమని, దీని కోసం అవసరమైతే 'దిట్టం' (మెనూ పరిమాణం) పెంచడానికి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.?భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా, భక్తులు మెచ్చుకునేలా నిర్వహించాలని వారు ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.తమ కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన పథకానికి డాక్టర్ హరి జవహర్ లాల్ విరాళం అందజేశారు.

## బాలికల ఆరోగ్యానికి ఎన్‌టీపీసీ భరోసా!!

**జెమ్ బాలికలకు ధన్వంతరి వైద్య సేవలు**
**బాలికల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా క్యాంప్**



**పెద్దపల్లి/ ఎన్‌టీపీసీ: ఏప్రిల్ 17 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండంలో జెమ్ 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాకతీయ ఫంక్షన్ హాల్‌లో బాలికల కోసం సమగ్ర వైద్య పరీక్షల శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఎన్‌టీపీసీ రామగుండం హెచ్.ఆర్. సిఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో, ధన్వంతరి హాస్పిటల్ వైద్యులు, పారామెడికల్ సిబ్బంది సహకారంతో జరిగిన ఈ శిబిరంలో జెమ్ లో నమోదైన మొత్తం 253 మంది విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలికల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడడం, అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశం. శిబిరంలో విద్యార్థినులకు సాధారణ శారీరక పరీక్షలు, దృష్టి పరీక్షలు, ప్రాథమిక డయాగ్నస్టిక్ పరీక్షలు నిర్వహించారు. వైద్య బృందం పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, నివారణ ఆరోగ్య సంరక్షణపై అవసరమైన సూచనలు అందించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని ప్రోత్సహించింది. ఈ కార్యక్రమం కింద బాలికల ఆరోగ్యం, విద్య, సాధికారతకు ఎన్‌టీపీసీ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. నిర్వాహక బృందం చక్కని ప్రణాళిక, సమన్వయంతో శిబిరాన్ని సజావుగా నిర్వహించింది. ఈ అర్థవంతమైన ఆరోగ్య కార్యక్రమాన్ని చేపట్టిన ఎన్‌టీపీసీ చొరవను పాల్గొన్న విద్యార్థినులు, సిబ్బంది అభినందించారు.

## ముగిసిన జనగణన రెండవ విడత శిక్షణ



**ఆత్మకూరు ఏప్రిల్ 17 (వార్తాప్రభ)**మర్రిపాడు లోని నందవరం ఆదర్శ పాఠశాల నందు నిర్వహించబడుతున్న జనాభా గణన రెండవ విడత మూడు రోజుల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.ఈ శిక్షణలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్ వైజర్ లకు గణాంక సేకరణ విధానాలు డిజిటల్ పరికరాల వినియోగం మరియు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలపై ఫీల్డ్ ట్రైనర్ లు సమగ్ర అవగాహన కల్పించారు.ముగింపు కార్యక్రమంలో మండల తహశీల్దారు అనీల్ కుమార్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సిబ్బంది క్షేత్ర స్థాయిలో నిబద్ధతతో పనిచేసి జనాభా గణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ లు హరనాథ్ కలిశెట్టి రాజేంద్ర కుమార్ ఏ.ఎస్.ఓ రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దర్గాకు బాట ఏర్పాటు

**- మంత్రి, కలెక్టర్ ఆదేశాలతో తీరిన భక్తుల కష్టాలు**



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి బీ కాలనీ వద్ద హజరత్ సయ్యద్ జలాలుద్దీన్ ధర్వేష్ సుల్తాన్ షా దర్గా స్థలాన్ని ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులు,సూఫీ మతగురువు అల్తాఫ్ బాబాతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఎన్నో సంవత్సరాలుగా భక్తులు ఎదురుచూస్తున్న దర్గాకు బాటను ఏర్పాటు చేశారు. ప్రహరీ తొలగించి దర్గాకు బాట సౌకర్యం కల్పించారు. ఈ పనులను అల్తాఫ్ బాబా దగ్గరుండి పర్యవేక్షించారు. ఎట్టకేలకు తమ దర్గాకు బాట ఏర్పడటంతో ముస్లింలు రాష్ట్ర ప్రభుత్వానికి, మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫారూఖ్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టి.డి.జనార్ధన్ కు, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు ధన్యవాదాలు తెలిపారు.

## సెలవు రోజుల్లో కూడా పనిచేయనున్న క్యాష్ కౌంటర్లు

**విజయవాడ పశ్చిమ ఏప్రిల్ 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజల సౌకర్యార్థం నగరంలోని క్యాష్ కౌంటర్లు సెలవు రోజుల్లో కూడా అన్నియును అందుబాటులో ఉన్నాయన్నారు విజయవాడ నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి.సృజన శుక్రవారం నాడు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఇంటి పన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయలపై 50% వడ్డీ రాయితీ, 2026- 27 సంవత్సరమునకు ఇంటి పన్ను ఖాళీ స్థలాల పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ, పండుగ రోజుల్లో కూడా ప్రజలు వినియోగించుకోగలరని అన్నారు. నగర పరిధిలో గల 13 క్యాష్ కౌంటర్లు, 286 సచివాలయాల్లో ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సిబ్బంది ఉదయం అందుబాటులో ఉంటారని ప్రజలు పన్నులు చెల్లించవచ్చని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ఆన్లైన్లో ఈ వెబ్సైటు ఘఘ.ఎంఘ.ప్రశీజ.అఅ, ద్వారా చెల్లింపులు చేయవచ్చని, పురమిత్ర యాప్ ద్వారా కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఈ అవకాశం కేవలం ఏప్రిల్ 30, 2026 వరకు ఉన్నందున, ప్రజలందరూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన కోరారు.

# గ్రామ స్వరాజ్య సాధనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లక్ష్యం

● పంచాయతీల అభివృద్ధికి రూ.25కోట్ల నిధులు.. అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఏపీలో పంచాయతీల అభివృద్ధికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతి నియోజకవర్గానికి 25 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయడం చాలా గొప్ప విషయం అని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ శాఖ నుండి గుడివాడ నియోజకవర్గం లోని గ్రామాల అభివృద్ధికి మంజూరు కానున్న 25 కోట్ల నిధుల వినియోగంపై అధికారులు, కూటమి నాయకులతో ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము సమావేశం అయ్యారు. అన్ని గ్రామాలకు సమన్యాయం జరిగేలా, పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల వారీగా ప్రాధాన్యతా పనుల జాబితా సిద్ధం చేశామన్నారు. రూరల్ మండలంలో రూ. 8.62కోట్లు, నందివాడ మండలంలో రూ. 8.05కోట్లు, గుడ్లవల్లేరు మండలంలో రూ. 8.33 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ప్రధానంగా కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి భవనాలు, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు తదితర అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఏ.ఈలు సూరిబాబు, నాగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ మండల టిడిపి అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, డిసి చైర్మన్లు మల్లీపెద్ది సుబ్రమణ్యం, ఆంజనేయులు, సర్పంచ్ రాధాకృష్ణ, కూటమి నాయకులు సీతయ్య, అంజిరెడ్డి, పేర్ని జగన్, బాబిరెడ్డి, పలువురు పంచాయతీరాజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికాన్ని జయించిన ప్రతిభ

● బైపీసీలో 991 మార్కులతో యలమర్తి వర్షిత రాష్ట్రస్థాయి రికార్డు !



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** కటిక పేదరికం, కష్టాలే పెట్టుబడిగా ఆ బాలిక చదివింది. అమ్మ పడుతున్న శ్రమను చూసి చలించిపోయింది. ఎలాగైనా గొప్ప చదువు చదివి అమ్మ కష్టాలను తీర్చాలనుకుంది. ఆ పట్టుదలే నేడు ఆమెను ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలబెట్టింది. ఇంటర్ బైపీసీ విభాగంలో యలమర్తి వర్షిత 1000 మార్కులకు గానూ 991 మార్కులు సాధించి సంచలనం సృష్టించింది.

**అమ్మ కష్టానికి ప్రతిఫలం.. :** వర్షిత తల్లి ఒక సాధారణ బట్టల కొట్టులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. తండ్రి సహకారం లేకపోయి-న, కూలీ పనులకు వెళ్తూనే తన కుమార్తెను ఉన్నత చదువులు చదివించాలని ఆ తల్లి కన్న కలలను వర్షిత నిజం చేసింది. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో కూడా వర్షిత ఎక్కడా అధైర్యపడకుండా తన ఏకాగ్రతను చదువుపైనే పెట్టింది. అమ్మ బట్టల కొట్టులో గంటల తరబడి నిలబడి పనిచే యడం చూసినప్పుడు, నా అలసట మాయమైపోయేది. అమ్మ కోసం ఏదైనా సాధించాలనే పట్టుదల పెరిగి పట్టుదలతో చదివింది. భవిష్యత్తులో డాక్టర్ అయ్యి, పేద ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె ధీమాగా చెబుతోంది. ఒక సామాన్య కార్మికురాలి కుమార్తె ఇంతటి ఘన విజయం సాధించడంపై స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. "ఆర్థిక ఇబ్బందులు ప్రతిభకు అడ్డంకి కాదని వర్షిత నిరూపించింది" అని పలువురు ప్రముఖులు ఆమెను అభినందిస్తున్నారు. వర్షిత సాధించిన ఈ విజయం ఎంతో మంది పేద విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. "కష్టం నీదైతే.. విజయం నీ బానిస అవుతుంది" అని వర్షిత మరోసారి నిరూపించింది.

# అగ్నిమాపక సిబ్బందికి వైద్య పరీక్షలు



**గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గుడివాడ అగ్నిమాపక కేంద్రంలో సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ప్రత్యేక వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్టా ల్యాబ్, వంశీ హార్ట్ కేర్ సెంటర్, విజయవాడ మరియు సెంటిని హాస్పిటల్, విజయవాడ (గుడివాడ బ్రాంచ్) వైద్య బృందాలు గుడివాడ అగ్నిమాపక కేంద్రానికి విచ్చేసి సేవలందించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, అలాగే ఏపీఎఫ్ఎస్ ఫిల్లింగ్ స్టేషన్, గుడివాడలో పనిచేస్తున్న బంక్ సిబ్బందికు వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బందికి రక్త పరీక్షలు, హార్ట్ పరీక్షలు, ఈసీజీ, 2డి ఎకో పరీక్ష, అలాగే లివర్ ఫైబ్రో పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రతి ఒక్కరికి పరీక్షలు చేసి వారి ఆరోగ్య పరిస్థితిపై అవసరమైన సూచనలు చేశారు. ఈ వైద్య శిబిరం అందరికీ ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# ఏ సీతారామపురం 2 అంగన్వాడీ కేంద్రములో గ్రోసరీ ఛాలెంజ్ , నిర్వహణ



**హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి సెక్టార్ నందుగల ఏ సీతారాంపురం సచివాలయంలో, ఏ సీతారాంపురం 2 అంగనవాడి కేంద్రం నందు ఎనిమిదవ పోషణ పక్కవాడ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురుషులను భాగస్వాములను చేస్తూ గ్రోసరీ చాలెంజ్ ను నిర్వహించడం జరిగింది. మరియు 0 ప్రాసెస్ లేదా తక్కువ ప్రాసెస్ ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవడం పై అవగాహన కల్పించారు. పిల్లలకు జంక్ ఫుడ్ ఇవ్వకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తయారు చేసే ఇవ్వడం గురించి తల్లులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరిసిడిఎస్ సూపర్వైజర్ ఝాన్సీ రాణి, ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు తల్లులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగుదేశం పార్టీ కోశాధికారిగా నియమితులైన ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని మచిలీపట్నంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్ అథారిటీ సభ్యులు రామదేని వేణుబాబు, మాదల సురేష్, సనక సుబ్బారావు, కట్ట రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.
-గుడివాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :

# నాగన్న చెరువు పంచాయతీలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం నాగన్న చెరువు పంచాయతీలో శుక్రవారం బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సముద్ర వేణి ఆధ్వర్యంలో 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్ర వేణి మాట్లాడుతూ చిన్న పిల్లలలో ప్రేమ అనురాగాలు పెంపొందించేందుకు నానమ్మ తాతయ్యలతో ఎక్కువ సమయం గడిపే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్ లకు, టీవీలకు దూరంగా ఉండి ఆటల వైపు పిల్లలు ఆకర్షతులయ్యే విధంగా చేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. పిల్లలు రెండు సంవత్సరాల్లోపు వయసులోనే మెదడు అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఈ దశ అత్యంత కీలకమని పిల్లలు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఇవ్వాలని అన్నారు. ఇలా చేయడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని మెదడు అభివృద్ధికి సహాయపడుతుందని ఈ దశలోనే పిల్లల మెదడు 80% అభివృద్ధి జరుగుతుంది కాబట్టి ఈ దశ అత్యంత కీలకమని సిడిపిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సముద్రవేణి,సూపర్వైజర్ రేవు నాగలక్ష్మి గ్రామ సర్పంచ్ తమ్మినీడి అరుణకుమారి, గ్రామ టిడిపి నాయకులు తమ్మినీడి శ్రీనివాస్ ఏఎన్ఎం సంతోషమ్మ ఎంపీ హెచ్ ఓ షమీ ఆశా వర్కర్ పార్వతి అంగన్వాడీ కార్యకర్త వాణి ఆయమ్మ అన్నపూర్ణ మరియు స్కూల్ టీచర్ నాగలక్ష్మి పాల్గొన్నారు...

# మిర్చి ట్రాక్టర్ బోల్తా... మహిళ మృతి

● మిర్చి కూలీలతో వెళ్తుండగా ప్రమాదం

● ఇద్దరికి తీవ్ర గాయాలు... ఆసుపత్రికి తరలింపు...





**పెనుగంచిప్రోలు/ వత్సవాయి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పరిధిలోని వత్సవాయి మండలం తాళ్లూరు గ్రామం వద్ద మిర్చి కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.తెలంగాణ లోని మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అన్నపూర్ణ (65) ఈ ప్రమాదంలో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన మ-రో ఇద్దరు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. మడిపల్లి గ్రామానికి చెందిన రైతు బిట్ర కృష్ణకు చెందిన మిర్చి పొలంలో పనులు ముగించుకుని కూలీలు తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాయపడిన వారిని వెంటనే మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై వత్సవాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో నాడు - నేడు నిధుల గోల్ మాల్ పై విచారణ

● విచారణలో వెలుగుచూసిన పలు అక్రమాలు. ● ఖాళీ చెక్కులపైనే సంతకాలు. ● ఉద్యోగులను మందలించిన విచారణ అధికారిణి.





**మోపిదేవి/అవనిగడ్డ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** మోపిదేవి లోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు నిధుల వినియోగంలో జరిగిన అవకతవగలపై ఉయ్యూరు డివిజన్ విద్యాశాఖ అధికారినీ పద్మారాణి శుక్రవారం క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. మచిలీపట్నం డివిజన్ విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్ గతంలో చేపట్టిన విచారణ నివేదిక ప్రకారం సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఉయ్యూరు మండలం యాకమూరు పాఠశాలకు బదిలీపై వెళ్లిన దుర్గా సాగర్ కు అవకతవకల విషయంలో షోకాజ్ నోటీసులు జారీ చేశారు.సదరు ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన వివరణతో కూడిన సమాచారంపై సంతృప్తి చెందని కాకినాడ ఆర్జెడి ,ఉయ్యూరు డివిజన్ విద్యాశాఖ అధికారినీ మలి విడత విచారణాధికారిగా నియమించారు.శుక్రవారం మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో ఫిర్యాదుదారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, సిఆర్పి, పేరెంట్స్ కమిటీ సభ్యులను నేరుగా ఆమె విచారించి వివరాలు సేకరించారు. 2022వ సంవత్సరంలో ప్రారంభమైన నాడు నేడు పనులకు సంబంధించి 2024 – 25 సంవత్సరం వరకు జరిగాయి. పనులు సంబంధించి పేరెంట్స్ కమిటీ తీర్మానాలు లేకుండానే చేపట్టిన పనులు లోపభూయిష్టంగా ఉండటం వర్క్ కమిటీ సభ్యులు ,ఉద్యోగుల సంతకాలు లేకుండా సదరు పనులు చేపట్టినట్లు విచారణలో అధికారులు గుర్తించారు. పనులకు సంబంధించి వివరాలు నమోదు చేయకుండా, పనులు చేయకుండా ముందస్తుగానే ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకున్నట్లు ఇంజనీరింగ్ ఉద్యోగులు విచారణ అధికారికి రాతపూర్వకంగా తెలియజేయడంతో విచారణ అధికారులు సైతం విస్తు పోయారు. బాధ్యత కలిగిన ఉద్యోగులుగా ఉంటూ ఖాళీ చెక్కులపై ఎలా సంతకాలు చేశారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు నేడు పనులకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా పనులు చేసిన సంస్థలు పేరున రాయాల్సిన చెక్కులు థర్డ్ పార్టీ వ్యక్తులు పేరిట కమిటీ సభ్యుల ఆమోదం ,సంతకాలు లేకుండానే చెక్కులు రాసి డ్రా చేయటాన్ని బ్యాంక్ స్టేట్మెంట్ ల ఆధారంగా విచారణ అధికారులు గుర్తించారు. 2025 జూన్ నెలలో ప్రభుత్వం నాడు నేడు పనులను ఎక్కడికక్కడ యధావిధిగా నిలుపుదల చేస్తూ జీవో జారీ చేయగా పనులు నిలిపివేసిన అనంతరం జూలై నెలలో ఇంజనీరింగ్ అధికారులకు ఏ విధమైన సమాచారం లేకుండా హడావుడిగా పనులు చేపట్టినట్లు విచారణలో గుర్తించారు. నిధులు డ్రా చేసి నెలలు గడిచిన అనంతరం హడావిడిగా పనులు చేయటంపై ఫిర్యాదుదారులు రాతపూర్వకంగా విచారణ అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులు ధిక్కరిస్తూ నాడు నేడు పనులు వారి ఇష్టం వచ్చిన రీతిలో చేయటం నిధులను దుర్వినియోగపరచడం జరిగిందని అధికారులకు రాతపూ-ర్వకంగా తెలియజేయగా.. ఆమె వాటికి సంబంధించిన ఆధారాలను స్వీకరించారు. చేసిన కొంతమేర పనులు నాణ్యత లోపం గా ఉండటం కమిటీ సభ్యులు ఉద్యోగులుకు ఏ విధమైన సమాచారం లేకుండా నిధులు డ్రా చేయడంపై విచారణ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదులు అందజేశారు . విచారణకు హాజరైన ప్రతి ఒక్కరి నుండి నేరుగా రాతపూర్వకంగా వారి నుండి అభ్యంతరాలను, ఆధారాలను సేకరించిన విచారణ అధికారి పూర్తిస్థాయి నివేదికను వారం రోజులలో ఆర్జెడి గారికి అందించనున్నట్లు ఆమె చెప్పారు ఎంఈఓ లు శివశంకర్, జిఎస్బి గోపాల్ ,ఏవి రమణ, తదితరులు విచారణలో పాల్గొన్నారు.

# ఒక్కసారి ముఖ్యమంత్రికే మన జగనన్న విజన్ సూపర్

**-ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ శిరసాని ప్రకాష్**



**విస్సన్నపేట,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం లేకపోయిన ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు ప్రజల మధ్యన ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకున్న అనుభవంతో నవ్యాంధ్ర రెండవ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన రెడ్డి సేవలందించారని జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి ప్రకాష్ తెలియజేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించే లక్ష్యంగా వైఎస్ జగన్మోహన రెడ్డి నవరత్న పథకాలను గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా సచివాలయాల అనుసంధానంతో ప్రతినెలా మొదటి తేదీన సూర్యోదయానికన్నా ముందే తలుపు తట్టి మరి అవ్వ తాతలకు వికలాంగ సోదరులకు వితంతువులకు ఒంటరి మహిళలకు చేనేత గీతా డప్పు కళాకారులకు హెచ్ఐవి బాధితులకు తలసేమియా వ్యాధిగ్రస్తులకు తదితరులకు పింఛన్లు అందించడం జరిగిందని మండలంలో మారుమూల గ్రామాలలో నివసించే ప్రధానికానికి మండల కేంద్ర కార్యాలయాలకు రాకుండా రైతులకు రైతు భరోసా ఆరోగ్యం కొరకు వెల్నెట్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఘనత మా జగనన్నదేనన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ని మించిన తనయుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన రెడ్డి నాలుగు పోర్టులు, ఒక అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, పది షిప్పింగ్ ఆర్బర్ లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ లు, 17 మెడికల్ 17 నర్సింగ్ కాలేజీలు, 10000 విలేజ్ క్లినిక్ లు, 45000 నాడు నేడు స్కూల్ లు 15వేల సచివాలయాలను అదే స్థాయిలో ఉద్యోగాలను యువతకు అందించడం జరిగింది అన్నారు అని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి గురించి ప్రత్యేకంగా చెప్పే పని లేదని ఏ గ్రామం వెళ్లిన కట్టడాల రూపంలో కనబడతాయని అప్పుడు ఇచ్చిన పథకాలను ఇప్పుడు కూడా చెప్పుకుంటున్నారన్నారు.

# డీలర్లు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మాత్రమే రైతులకు అందించాలి -ఏడిఏ శ్రీనివాసరావు

-ఎరువులు, విత్తనాల వినియోగంపై ఫెర్టిలైజర్, విత్తనాల డీలర్లకు అవగాహన






**జి.కొండూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** డీలర్లు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు మాత్రమే రైతులకు అందించాలని మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యం.శ్రీనివాసరావు పేర్కొన్నారు. జి.కొండూరు పిఎసిఎస్ కార్యాలయంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఎరువులు, విత్తనాల వినియోగంపై ఫెర్టిలైజర్, విత్తనాల డీలర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి హాజరైన ఏడిఏ శ్రీనివాసరావు సరైన రీతిలో ఎరువులు వినియోగించడం, సమయాని కి వాడటం,పంటల ఉత్పాదకత పెంపులో వాటి ప్రాముఖ్యత తదితర అంశాలపై డీలర్లకు అవగాహన కల్పించారు.ముఖ్యంగా ఎరువులు దుర్వినియోగం లేదా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ శాఖ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించారు.ఈ కార్యక్ర మంలో ఏవో టెక్నికల్ వాసుదేవ్, విఏఏ లు పాల్గొన్నారు.

# చింతల ఆధ్వర్యంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు తాతయ్యకు టీడీపీ శ్రేణుల సత్కారం



**పెనుగంచిప్రోలు, ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ) కి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైనందుకు గాను వారు మరెన్నో పదవులు ఆశించాలని,మనసా వాచ కర్మణా కోరుకుం టూ శాసనసభ్యులు వారికి అభినందనలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతల సీతారామయ్య , సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిపి వేగినే టి గోపాలకృష్ణమూర్తి పెనుగంచిప్రోలు సొసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ, అమ్మవారి దేవస్థానం మాజీ ఉత్సవ కమిటీ సభ్యులు చుం చు రమేష్ బాబు ,మాజీ జెడ్పిటిసి సభ్యులు గజ్జి కృష్ణమూర్తి , మాజీ సర్పంచ్ జల్లెపల్లి సుధీర్ బాబు , నల్లపు నేని. కొండ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్ , బి సి జిల్లా నాయకులు కొలిపాక బ్రాహ్మం,మాది నేని వెంకట్రావు , శివ , నూతలపాటి వెంకటేష్ , గింజుపల్లి. గోపి , లగడపాటి ప్రవీణ్ ,కాకాని బ్రాహ్మం.బొల్లంలింగయ్య ,ముండ్లపాడు రాము , బొడ్డు శ్రీధర్ , పొట్ట పెంజర రాము , ముండ్లపాటి పూర్ణ, గజ్జి శివ , కంభం.చిరంజీవి , ముసి బోయిన కృష్ణ, బాడిశా చిన్న మీరయ్య,తదితరులు అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లేశ్వరంలో వికసిత్ భారత్ - వి బి జి రామ్ జి అవగాహన కార్యక్రమం....



**కృత్తివెన్ను,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో శుక్రవారం వి బి జి – రామ్ జి అవగాహన కార్యక్రమం నిర్వహించరు బంటుమిల్లి మండల బిజెపి అధ్యక్షుడు జల్లూరి కిరణ్ గుప్త అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వీబీజీ రామ్ జి అవగాహన కార్యక్రమం జిల్లా కన్వీనర్ నగరాయులు ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం మెరుగుగా చేసి నూతన సంస్కరణలతో ప్రజలకు ఎంతో చేరువ చేశారు అని తెలియజేశారు. పని దినాలు పెంచడం వల్ల మరియు వేతనం పెంచడం వల్ల ఇటువంటి పనులు లేని కాలంలో గ్రామాల్లోని కార్మికులకు బడుగు బలహీన వర్గాల వారికి, రైతులకు ఎంతగా ఉపయోగపడుతుందో వివరించారు అధికారుల మరియు ప్రజల సమన్వయం తో మాత్రమే ఈ పథకం యొక్క ప్రయోజనాలు అందరికీ సక్రమంగా అందుతాయి అని సూచించారు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ఈ పథకం పై నిబద్ధతతో ఉన్నాయి అని తెలియచేశారు పని దినాలు పెంచడంపై మరియు వేతనం పెంచడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు మరియు ఉపాధి హామీ పనుల్లో వచ్చే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేశ్వరం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, బిజెపి జిల్లా సెక్రటరీ ఇల్లూరి నాగబాబు, మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండ్రెడ్డి నాగరామాంజనేయులు, వీ జే ఎం ఎం మాజీ స్టేట్ కార్యవర్గ సభ్యులు పరిమిసెట్టి ప్రభాకర్, కృతివెన్ను బీజేపీ మండల అధ్యక్షులు యేసురాజు, బాలకృష్ణ మరియు పార్టీ కార్యకర్తలు మరియు కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# సహకార రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు నూతన శకం.!

## –కేడీసీసీ బ్యాంక్ విజయగాథపై సీఎం చంద్రబాబుతో రఘురాం కీలక చర్చలు



**మచిలీపట్నం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అమరావతి సచివాలయంలో మాజీ మంత్రి, ఉమ్మడి కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురాం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సహకార బ్యాంకింగ్ రంగం బలోపేతం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి, రైతు సంక్షేమం వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ గత కొన్నేళ్లలో సాధించిన ప్రగతిని వివరించిన చైర్మన్, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ 106 కోట్ల లాభాన్ని నమోదు చేసి స్థిరమైన వృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఇది బ్యాంక్‌పై ప్రజల విశ్వాసానికి, సమర్థవంతమైన నిర్వహణకు నిదర్శనమని పేర్కొన్నారు. సహకార రంగంలో డిజిటల్ మార్పుకు కేడీసీసీ బ్యాంక్ నాంది పలికిందని చైర్మన్ వివరించారు. అన్ని జిల్లా సహకార బ్యాంకుల్లో తొలిసారిగా యూపీఐ సేవలను విజయవంతంగా అమలు చేసిన ఘనత కృష్ణా జిల్లా బ్యాంక్ కే దక్కిందని తెలిపారు. అలాగే 425 పిఎసిఎస్ సంఘాల 100% కంప్యూటరీకరణ పూర్తి కావడం ఒక చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన సిబ్బందిని, అధికారులను, భాగస్వామ్య సంస్థలను ముఖ్యమంత్రి అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ విస్తరణకు ఇది మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. రైతులకు అందిస్తున్న అంత్యక్రియల సహాయం,వ్యక్తిగత ప్రమాద బీమా,ఇతర సంక్షేమ పథకాల అమలుపై వివరంగా తెలుసుకున్నారు. ఈ పథకాలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా,ప్రతి అర్హత గల కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు కుటుంబాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మరణించిన రైతుల కుటుంబాలకు వన్ టైం సెటిల్మెంట్ (ఓ టి ఎస్) ద్వారా వడ్డీ మాఫీ అమలు చేస్తున్నామని చైర్మన్ వివరించారు. ఈ చర్యల వల్ల ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తోందని, సహకార బ్యాంకింగ్ రంగంపై విశ్వాసం మరింత పెరుగుతోందని తెలిపారు. అదేవిధంగా, కృష్ణా జిల్లాలో స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి నిర్వహిస్తున్న చెక్కుల పంపిణీ కార్యక్రమాల గురించి రఘురాం ప్రస్తావించారు. ఇప్పటికే జగ్గయ్యపేట, విజయవాడ ఈస్ట్, పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయన్నారు. త్వరలోనే మిగతా నియోజకవర్గాల్లో కూడా ఈ కార్యక్రమాలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలతో ప్రత్యక్ష అనుసంధానం పెరుగుతోందని, దీని ఫలితంగా ప్రభుత్వంపై విశ్వాసం మరింత బలపడుతోందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బ్యాంక్ పనితీరును అభినందిస్తూ, సహకార రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు సులభమైన, పారదర్శకమైన, సాంకేతిక ఆధారిత సేవలను అందించాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. సహకార రంగ అభివృద్ధి, రైతు సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కేడీసీసీ బ్యాంక్ ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కట్టుబడి ఉన్నామని నెట్టెం శ్రీ రఘురాం తెలిపారు.

# భీమవరం కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ ప్రారంభం

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి మార్గం






**భీమవరం,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధికి ఊతమివ్వడానికి జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో భీమవరం కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, జిల్లాలో సులభంగా మరియు వేగంగా వ్యాపారం ప్రారంభించే వాతావరణం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా ఉపాధి అవకాశాలను పెంచడంలో, అలాగే ఆక్వా ఉత్పత్తులు, వ్యవసాయం, కోయిర్, అరటి ఫైబర్, బియ్యం ఉప ఉత్పత్తుల వంటి స్థానిక వనరులకు విలువ జోడించడంలో దోహదపడతాయని కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ ద్వారా వ్యాపార ఆలోచనల ఎంపిక నుంచి మార్కెట్ విశ్లేషణ, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ (ఞూ=ం) తయారీ వరకు పూర్తిస్థాయి సహాయం అందించనున్నారు. ఆహార ప్రాసెసింగ్, ఆక్వా ఆధారిత పరిశ్రమలు, బయోడిగ్రేడబుల్ పదార్థాలు, టెక్స్టైల్స్, రెడీమేడ్ గార్మెంట్స్, నిర్మాణ రంగానికి సంబంధించిన పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అదనంగా, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ , స్టాండ్–అప్ ఇండియా, సిజిటీఎంఎస్ఈ వంటి పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందే విధానంపై మార్గనిర్దేశం చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి అవగాహన కల్పించనున్నారు. భూమి ఎంపిక, మౌలిక వసతుల ప్రణాళిక, యంత్రాల ఎంపిక, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ అనుమతులు, సర్టిఫికేషన్, ఫ్యాక్టరీ లైసెన్స్ వంటి అనుమతుల పొందడంలో కూడా సహాయం అందించనున్నారు. ముడి సరుకుల సమీకరణ, మార్కెట్ లింకేజీలు కల్పించడం ద్వారా వ్యాపారు లను కొనుగోలుదారులు, ఎగుమతిదారులతో అనుసంధానం చేయనున్నారు. మూలధన సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్‌మెంట్, విద్యుత్ టారిఫ్ సబ్సిడీ, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ వంటి ప్రోత్సాహకాలపై కూడా అవగాహన కల్పించనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఈ ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడి, పెట్టుబడులను ఆకర్షించి, స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ నాగరాణి ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా మండల గ్రామ స్థాయిలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ఏర్పాటు



**పెడన,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** సమగ్ర స్త్రీ శిశు అభివృద్ధి పథకం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. మూడు దశల్లో ఈ కమిటీలు పనిచేయనున్నాయి. జిల్లా మండల గ్రామస్థాయిలలో ఏర్పాటు కానున్న ఈ కమిటీలోని ప్రతినిధులు బాలల సంక్షేమానికి కట్టుబడి పని చేయనున్నారు. వారి అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోమన్నారు. జిల్లా కమిటీ లో ఎస్పీ జిల్లా రెవెన్యూ అధికారి జడ్పీ సీఈవో జిల్లా పంచాయతీ అధికారి జిల్లా విద్యాశాఖ అధికారి గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి సి హెచ్ ఎస్ సమగ్ర శిశు వు అభివృద్ధి పథకం ఆయా నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ఉంటారు. అలాగే మండల స్థాయిలో మండల అధికారులు తాసిల్దార్లు ప్రధానోపాధ్యాయులు గ్రామస్థాయిలో పంచాయతీ సెక్రెటరీ వీఆర్వోలు ఏఎన్ఎం ఎంఎస్కేలు అంగన్వాడీ కార్యకర్తలు సమాఖ్య ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. పెడన మండలంలో మడక గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటేశ్వరమ్మ తెలిపారు

# స్వీయ గణన నమోదు చేసిన జిల్లా కలెక్టరు ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్

● స్వీయ గణన నమోదుపై అవగాహన కలిగించాలి ● జిల్లా కలెక్టరు ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** జనగణన–2027లో భాగంగా 'స్వీయ గణన' నమోదు కార్యక్రమంపై ప్రజలకు విస్తృత అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టరు ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరు హరేంధిరప్రసాద్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బిందు మాధవ్ శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో స్వీయ గణన నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 16 నుంచి 30వ వరకు సెన్సెస్ పోర్టల్ నందు కుటుంబ యజమానులు వారి స్వీయ వివరాలు భారత ప్రభుత్వ వెబ్సైట్ లో స్వయంగా నమోదు చేసుకొన ప్రజలందరికీ అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు కూడా https://se.census.gov.in పోర్టల్ ద్వారా స్వీయ గణన చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన' నమోదు పూర్తిగా స్వచ్ఛందమని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా, విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# టెక్నాలజీ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న "ఇంటెలిజెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డివైసెస్‌లి అంతర్జాతీయ సదస్సు



**చంద్రగిరి,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** "ఇంటెలిజెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డివైసెస్" (ఐఈసిఓఎం – 2026) పై 4వ అంతర్జాతీయ సదస్సు మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో మార్చి 17న ప్రారంభమై, మార్చి 19 వరకు విజయవంతంగా కొనసాగింది. "భవిష్యత్తును సృష్టిస్తూ: స్మార్ట్ ప్రపంచం కోసం ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ అభివృద్ధి" అనే ప్రధాన అంశంతో ఈ సదస్సు నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ స్కూల్‌లోని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం, ఏవిఈ ట్రెండ్స్ పబ్లికేషన్స్‌తో సంయుక్తంగా నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలు మరియు పరిశ్రమ నిపుణులు ఇందులో పాల్గొన్నారు.సదస్సుకు మొత్తం 147కు పైగా పరిశోధనా పత్రాలు సమర్పించబడి, ఇంటెలిజెంట్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీలలో నూతన ఆవిష్కరణలు ప్రదర్శించబడ్డాయి. పరిశోధకులు లో–పవర్ ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కమ్యూనికేషన్, స్మార్ట్ గ్రిడ్స్ వంటి కీలక రంగాల్లో తమ పరిశోధనలను ప్రదర్శించారు. ఈ సదస్సులో విశిష్ట నిపుణుల ప్రసంగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఐఐటి మద్రాస్‌కు చెందిన ప్రొఫెసర్ అన్బరాసు మనివన్నన్ "అడ్వాన్స్‌డ్ మెమరీ టెక్నాలజీ ఫర్ హై–స్పీడ్ కంప్యూటింగ్" అంశంపై తన అవగాహనను పంచుకున్నారు. హై–స్పీడ్ కంప్యూటింగ్‌లో నాన్–వోలటైల్ మెమరీ, ఫేజ్–చేంజ్ మెటీరియల్స్ ప్రాముఖ్యతను వివరించారు.నిరమై హెల్త్ అనలిటిక్స్‌కు చెందిన డాక్టర్ ప్రశాంత్ హరి "కృత్రిమ మేధస్సు ఆధారిత థర్మల్ ఇమేజింగ్ టెక్నాలజీ" ద్వారా ఆరోగ్యరంగంలో సంభవిస్తున్న మార్పులను వివరించారు. ఈ సాంకేతికత ద్వారా నాన్–ఇన్వేసివ్ విధానంలో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చని తెలిపారు.జర్మనీకి చెందిన సిమెన్స్ సంస్థలో సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పరమ్ బెనర్జీ "స్మార్ట్ గ్రిడ్స్ మరియు స్థిరమైన శక్తి వ్యవస్థలు"పై తన ప్రసంగం ద్వారా పునరుత్పాదక శక్తి వినియోగం, డిజిటల్ ట్విన్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ కంట్రోల్ సిస్టమ్స్ ప్రాముఖ్యతను వివరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ పి.వి. రమణ మాట్లాడుతూ, అకాడమియా మరియు పరిశ్రమల మధ్య సహకారం పెంపొందించడంలో విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని తెలిపారు. "ఇంటెలిజెంట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డివైసెస్ సదస్సు ఆవిష్కరణలకు దారితీసే వేదికగా నిలిచి, భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధికి దోహదపడుతోంది" అని పేర్కొన్నారు.సదస్సులో పాల్గొన్న వారందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియా నీ సందర్శించిన వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్






**హనుమాన్ జంక్షన్,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వీరవల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏ పీ ఐ ఐ సీ లో కృష్ణా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఇండస్ట్రియల్ ఏరియా నీ సందర్శించిరు. అనంతరం పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో పారిశ్రామిక వేత్తలు వారి కి ఉన్న ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకొని వచ్చినారు. అందులో అంశాలు పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణం ఇండస్ట్రియల్ లో దొంగతనలు ,మహిళల ఉద్యోగాలు పట్ల అసభ్య ప్రవర్తన , బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించడం వారి సమస్య లను తెలియజేశారు.దీనిపై స్పందించిన కృష్ణా జిల్లా ఎస్పీ మహిళల భద్రత మొదటి ప్రాధాన్యత మహిళా ఉద్యోగులను వేధించే వారి పై, ఇండస్ట్రియల్ ఏరియాలో దొంగతనలు చేసేవారిపై,బహిరంగ ప్రదేశాల లో మద్యం సేవించే వ్యక్తులపై కఠినచర్యలు తీసుకొంటాం అని ఎస్పీ తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత అని, పరిశ్రమలు నిర్మించే పారిశ్రామిక వేత్తలు కు భరోసా కల్పించటమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఈ సమావేశంలో తెలియజేశారు.

# ఎమ్మెల్యే వసంత ను సన్మానించిన టీడీపీ మండల పార్టీ నాయకులు



**జి.కొండూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు ను జి.కొండూరు మండల పార్టీ నాయకులు శుక్రవారం సాయంత్రం సత్కరించారు.జి.కొండూరు మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములకొండ వెంకటేశ్వరరావు, లంక నాగేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి పజ్జూరు రవికుమార్,మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్, జి.కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు విజయ్ లు గొల్లపూడి లోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువా కప్పి సన్మానించారు.

# ములపర్రులో అగ్నిప్రమాదం...



**కృత్తివెన్ను,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం ములపర్రు కాపుటూరులో శుక్రవారం తాడిచెట్టుకు విద్యుత్ వైరు తాగడంతో అగ్నిప్రమాదం సంభవించింది. సకాలంలో స్పందించిన బంటుమిల్లి అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని అగ్ని ప్రమాదాన్ని అదుపులోనికి తీసుకుని వచ్చారు. పక్కనే రైతులు సంబందించిన గడ్డివాములు ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతోపెను ప్రమాదం తప్పింది.

# ఆదర్శనీయుడు సర్వేపల్లి



**పోడూరు,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 51 వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. హెచ్ ఎం సూర్యకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చి, దేశానికి రెండవ రాష్ట్రపతిగా తన అమూల్యమైన సేవలు అందించిన ఆదర్శనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కట్టుంగ సూర్యనారాయణ, రుద్రరాజు వర్మ, యస్ యం సి మెంబర్ వనం భాను,ఆశా వర్కర్ మంద నిర్మల కుమారి,కడలి వెంకటేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణకు నివాళులర్పించారు.

# సభికులను నవ్విస్తూనే ప్రభుత్వాన్ని నిలదీసిన ప్రియాంకా గాంధీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** వయనాడ్ ఎంపీగా లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ వాద్రా తన తొలి ప్రసంగంతో పార్లమెంటును ఆకట్టుకున్నారు. శుక్రవారం 21 నిమిషాల పాటు సాగిన ఆమె ప్రసంగంలో వాగ్ధాటి, వ్యంగ్యం, రాజకీయ చతురత కలగలిసి కనిపించాయి. అధికార పక్షాన్ని ఇరుకునపెట్టేలా చమత్కారాలు విసురుతూనే, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సైతం నవ్వించి తనదైన ముద్ర కనబరిచారు. మహిళా రిజర్వేషన్లపై జరిగిన చర్చలో ప్రియాంక మాట్లాడుతూ.. తరచూ బీజేపీ విమర్శించే నెహ్రూ ప్రస్తావనను తెలివిగా వాడుకున్నారు. 'మహిళా హక్కులకు పునాది వేసింది నెహ్రూ అనే వ్యక్తి. కంగారుపడకండి.. మీరు భయపడే జవహర్‌లాల్ నెహ్రూ గురించి నేను చెప్పడం లేదు, ఇది చరిత్ర' అంటూ మోతీలాల్ నెహ్రూ రిపోర్ట్‌ను ప్రస్తావించారు.

# సుస్మిత ఉమా శంకర్ కు క్రిస్టియన్ కౌన్సిల్ హర్షం



**కాకినాడ,ఏప్రిల్ 17 (వార్తాప్రభ) :** తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వనమాడి సుస్మిత ఉమాశంకర్ నియామకం పట్ల క్రిస్టియన్ కౌన్సిల్ హర్షం వ్యక్తంచేసింది. క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర,జిల్లా నాయకులు క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షులు పాస్టర్ మోసా అబ్రహాం మాట్లాడుతూ సుస్మితను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడానికి ప్రధాన భూమిక పోషించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు ముందు ఉంటదని అలాగే యువతను ప్రోత్సహిస్తున్న భవిష్యత్తు నెరిగిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. సుస్మితను దీవిస్తూ ప్రార్థించిన క్రిస్టియన్ కౌన్సిల్ మహిళా అధ్యక్షురాలు షిబా జెహు, శ్రీ ఫణి,రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టే ప్రతి కార్యక్రమంలో దేవుడు దయ చూపాలని కౌన్సిల్ ఉపాధ్యక్షులు కె. మోజేష్ కుమార్ తెలిపారు.ఈ మేరకు కౌన్సిల్ సభ్యులు దేవిడ్ రాజు అకాను యేసుదాసు, ఎం. జాన్ పాల్, ఎం. సుందర్ పాల్, సురేష్ జాన్సన్, పి.సాల్మన్ రాజు, జాన్ వీక్లీఫ్, తాతపూడి అబ్రహాం రాజు అధిక సంఖ్యలో కౌన్సిల్ మహిళా సభ్యులు ఆమె స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188